

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు | ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com

హాష్ ఆయిల్ అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

- 82 చిన్న సైజు హాష్ బాటిల్స్, ఒక సెల్ ఫోన్ స్వాధీనం

3 లో...

దేశం గర్వించే స్థాయికి విద్యార్థులు చేరుకోవాలి

- హైకోర్టు న్యాయమూర్తి ఈవీ వేణుగోపాల్

3 లో...

రెండో రోజు 11 మంది నామినేషన్లు

నవతెలంగాణ- సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో రెండో రోజు శనివారం 11 మంది నుంచి 14 సెట్ల నామినేషన్లు వచ్చాయి. నాంపల్లి నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హింగోల్కర్ సంతోష్ కుమార్ నాలుగు సెట్ల నామినేషన్లు వేశారు. అలాగే గోషామహల్ నుంచి బీజేపీ అభ్యర్థి టి రాజసింగ్ నామి నేషన్ దాఖలు చేయగా..ముషీరాబాద్ నియోజకవర్గానికి ధర్మసమాజ్ పార్టీ ముత్యాల రాజేష్, మలక్ పేట్ నియోజకవర్గానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా సయ్యద్ బిలాల్, బీఎస్పీ అభ్యర్థిగా అల్లోలా రమేష్‌లు నామినేషన్లు వేశారు. అంబర్ పేట్ ఇండిపెండెంట్ క్యాండిడేట్ గా దేవరుప్పల శ్రీకాంత్, ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి మహ్మద్ జావిద్, జూబ్లీహిల్స్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా సుదిరెడ్డి శివ శంకర్ రెడ్డి లు నామినేషన్లు వేయగా, యాకుత్ పురా నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా మహ్మద్ అక్రాం అలీఖాన్, ఎ సరితలు నామినేషన్లు వేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో శ్రమజీవి పార్టీ నుంచి జాజుల భాస్కర్ నామినేషన్ దాఖలు చేశారు. తొలిరోజు ఏడుగురి నుంచి 9 సెట్ ల నామినేషన్ పత్రాలు దాఖలు అయిన విషయం తెలిసిందే.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 6 నామినేషన్లు ..

శాసనసభ ఎన్నికలకు రెండో రోజైన శనివారం జిల్లా వ్యాప్తంగా ఆరు నామినేషన్లు దాఖలైనటు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మొదటి రోజు ఆరు, రెండో రోజు ఆరుతో కలిపి గడిచిన రెండు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 12 నామినేషన్లు దాఖలైనట్టు పేర్కొన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు, మల్కాజిగిరి నుంచి మూడు, కూకట్‌పల్లి నుంచి రెండు, ఉప్పల్ నుంచి ఐదు నామినేషన్లు సంబంధిత ఆర్వోలు స్వీకరించినట్టు పేర్కొన్నారు. రెండో రోజూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని పేర్కొన్నారు. రెండో రోజు నామి నేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని,అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా అవసరమైన బందోబస్తు, ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

ఖరీదైన ఎన్నికగా మేడ్చల్ నియోజకవర్గం



- ప్రచారంలో పాల్గొనే వ్యక్తికి రూ. 300 నుంచి రూ. 500 వరకు.. !
- ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పక్క చూపులు చూడకుండా రూ. లక్ష నుంచి 50వేలు
- బూత్ ఇన్‌చార్జి నుంచి మున్సిపల్ ప్రజాప్రతినిధి వరకు డబ్బు తీసుకుంటున్న వైనం

వివరాలు 8 లో...



మూడు కోట్ల విలువైన మద్యం స్వాధీనం

23 మంది అరెస్ట్.

నవతెలంగాణ - చైతన్యపురి



రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుండి దాదాపు మూడు కోట్ల విలువైన అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని 88 కేసులు రిజిస్టర్ చేసి 23 మందిని అరెస్టు చేసినట్టు సరూర్ నగర్ ఎక్సైజ్ సూపరిడెంట్ రవీందర్ రావు తెలిపారు. శనివారం ఆర్కే పురంలోని సరూర్నగర్ ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరూర్నగర్ ఎక్సైజ్ పరిధిలోని ఐదు నియోజకవర్గాలైన ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, ఆమనగల్, షాద్నగర్, ఎల్బీనగర్ ప్రాంతాలలో ఎన్నికల నియమావళి ప్రకారం 24 గంటలు రెండు టీములు గస్తీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం లాంటిపై నిఘా ఉంటుందని తెలిపారు. ఎన్నికల నియామవళి ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 84,400 లీటర్ల మద్యం, 75 కేజీల గంజాయి లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ దాదాపు మూడు కోట్లు ఉంటుందని తెలిపారు. సుంకం చెల్లించని మద్యం, అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాల సమాచారం తెలిస్తే కమిషనర్ కార్యాలయానికి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1800 425252Зకు సంప్రదించవచ్చని సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యంగా గుర్తించడానికి వెలిట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిడెంట్, సరూర్నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీనివాసరావు , ఎక్సైజ్ ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్
- ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల మీద రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల వ్యయ పర్యవేక్షకులు, అధికారులతో సమన్వయ సమావేశం

6 లో...



బండ మైసమ్మనగర్ సమస్యలన్నీ తీర్చినా..

- నన్ను గెలిపించే బాధ్యత మీదే
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

4 లో...



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com

సంచార ముస్లిం తెగల నూతన సంఘం ఎన్నిక



నవతెలంగాణ- ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం నూతన కమిటీని శనివారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సైదా ఖాన్ అధ్యర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పఠాన్ సైదాఖాన్, ఉపాధ్య క్షులుగా ఫయుమ్ పాషా ఖాద్రీ, షేక్ బడే సాహెబ్, ప్రధాన కార్యదర్శిగా షేక్ షేర్ అలీ, సహాయ కార్యద ర్శులుగా మహమ్మద్ యాకుబ్, సయ్యద్ షరీఫ్, కోశాధికారిగా మహమ్మద్ గౌస్, కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ జావిద్, షేక్ జహంగీర్, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ పలువురు అభినందించారు.

అగ్నిమాపక నిబంధనలు పాటించాలి

ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్



నవతెలంగాణ - ముషీరాబాద్

దీపావళి పండుగ సందర్భంగా బాణా సంచా విక్రయించే దుకాణదారులు తప్పనిసరిగా అగ్నిమాపక నిబంధనలు పాటించాలని ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్ తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకుని వివిఎస్‌టి వద్దగల ఫైర్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్ మాట్లా డుతూ ముషీరాబాద్ ఫైర్ స్టేషన్ పరిధిలో దాదాపు 90 బాణాసంచా దుకాణాలను వ్యా పారు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ వద్ద నుంచి లైసె న్సును దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఫైర్ సేఫ్టీ లైసెన్స్ లేకుండా దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. బాణా సంచా దుకాణాలకు జింక్‌షీట్స్‌తో కూడిన రేకు లను మాత్రమే ఉపయోగించాలన్నారు. దుకాణం లోపల ఎటువంటి అలంకరణ సామాగ్రి ఏర్పాటు చేయకూడదని తెలిపారు. జనవాసా నికి దూరంగా దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక నిబంధనలను పాటిం చాలని అగ్ని ప్రమాదం సంభవిస్తే నియంత్రణ చర్యలకై రెండు డ్రమ్ముల నీటిని, రెండు బకెట్ల ఇసుకను సమీపంలో ఉంచాలన్నారు. అగ్నిని నివారించే పరికరం తప్పనిసరిగా ఉంచాల న్నారు. అదేవిధంగా నోస్మోకింగ్ బోర్డులు కూడా ఏర్పాటు చేయాలన్నారు.

కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలుగు ప్రజలు ఐక్యంగా ఉండి తెలంగాణ ఎన్నికల్లో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదించి, పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణలో పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులకు బీఫామ్ అందజేశారు. అనంతరం షేక్‌జలీల్ మాట్లాడుతూ ఆదానీ, అంబానీలకు ఊడిగం చేస్తున్న బీజేపీని తెలంగాణ నుండి తరిమి వేయాలని పిలుపునిచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ అమరవీరుల ప్రాణాల త్యాగంగా ఆవిర్భవించిన తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ తెలంగాణ ఇంచార్జి బాబర్ షేక్, రాష్ట్ర అధ్యక్షులు ఖలీమ్ ఉద్దీన్, సయ్యద్ సైదా, అభ్యర్థులు మల్లిక రేవతి, గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

119 స్థానాల్లో పోటీ చేయనున్న జన రాజ్యం పార్టీ

జన రాజ్యం పార్టీ అధ్యక్షులు జెఎల్.ఆశీర్వాదం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 119 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు జన రాజ్యం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జెఎల్. ఆశీర్వాదం స్పష్టం చేశారు.ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో పార్టీ కరపత్రం ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతీ పౌరునికి నెలకు రూ.2వేలు అందజేస్తామన్నారు. డిజిటల్ విద్య ప్రవేశపెట్టి ఉచిత విద్య అందజేస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ప్రజాధనాన్ని వృధా చేశారని విమర్శించారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సుప్రీంకోర్టుతో విచారణ చేయిస్తామన్నారు. రెండేళ్లగా పార్టీ గుర్తు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటి కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మక్తల్, గజ్వేల్ నుంచి తాను పోటీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ లీగల్ అడ్వైజర్ నవీన్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సి.వి.సుబ్బారెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ, విటల్ రావు, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల రాజేష్ నామినేషన్ దాఖలు



నవతెలంగాణ- ముషీరాబాద్

ధర్మ సమాజ్ పార్టీ ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల రాజేష్ శనివారం ముషీరాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో కిరణ్ మహరాజ్, భీంరావ్ మహరాజ్,సంతోష్ మహ రాజ్, భవాని మహ రాణి, సాయి గోపాల్ మహరాజ్, పవన్ మహరాజ్(అడ్వకేట్), విజయ్ మహరాజ్, అభిషేక్ మహరాజ్‌లు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యం







నవతెలంగాణ-అంబర్‌పేట

ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తున్నారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం గోల్నాక డివిజన్ పరిధిలోని గంగనగర్ న్యూగంగనగర్, గోవింద్ నగర్ లాలా బాగ్ తదితర ప్రాంతాలలో ఇంటింటి పాదయాత్ర నిర్వహించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయా లని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ పని చేస్తుందన్నారు. పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రజల అవసరాలు, అభ్యున్నతి లక్ష్యంగా రూపొం దించిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు పెట్టబడి సాయం అందిస్తూ పంటలను కొనుగోలు చేస్తు న్నారు. రాబోయే ఐదేళ్లలో రైతుబంధును రూ.10వేల నుంచి రూ.16వేలకు పెంచుతామన్నారు. జరుగుతున్న అభివృద్ధి మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు మరోసారి ఆశీర్వదించి, అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు. సీనియర్ నాయకులు ఆర్కే బాబు, నర్సింగ్ యాదవ్, సురేష్ గౌడ్, అంబటిరవి, లింగం యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా బీఆర్ఎస్

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

మైనారిటీలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నగర వైస్ ప్రెసిడెంట్ మైనార్టీ నాయకులు మహమ్మద్ ముస్త ఫా అలీ అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మైనారిటీలకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో మైనార్టీ విద్యార్థులు చదువుల కోసం రెసిడెన్నియల్ స్కూల్స్‌లో ఉచితంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందజే స్తున్నామన్నారు. వారి సంక్షేమం కోసం కుట్టు మిషన్లు ఇతరత్ర చాలా కార్యక్రమాలు నిర్వహి ంచామని భవిష్యత్తులో కూడా వారి సంక్షే మానికి మరిన్ని అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది అబ్దుల్ కబీర్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మద్దతుగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా శనివారం పలువురు బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ సతీమణి మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ వెంకటేశ్, కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు ధర్మరాజు, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దళిత ద్రోహుల పార్టీలు కాంగ్రెస్, బీజేపీ

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆరోపణ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దళితులకు ద్రోహం చేసే కాంగ్రెస్, బీజేపీ పార్టీలను జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సమాధి చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆరోపించారు.శనివారం హిమాయత్ నగర్ లోని పార్టీ కేంద్ర కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మా ట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయా లకు వ్యతిరేకంగా రాజ్యాంగ స్ఫూర్తికి విరు ద్ధంగా దళిత జాతిని విభజించడానికి కుట్రలకు పాల్పడి రాజకీయ లబ్ది పొందడానికి ప్రయ త్నం చేస్తున్న మనువాద, దోపిడీ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయంగా సమాధి చేయకపోతే బానిసత్వం తప్పదని హెచ్చరించారు. దళిత జాతి ఎన్నికలు ద్వారా పొలిటికల్ పవర్ సాధన ద్వారానే సోషల్ జస్టిస్, రక్షణ, విముక్తి వస్తుందని, మనువాదుల విభజన రాజకీయాలకు బలైతే రాబోయే రోజుల్లో భవిష్యత్తు ఉండదని, పూర్వపు బానిసత్వం తప్పదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీరం సతీష్ కుమార్, అధికార ప్రతినిధి దేవునూరి శ్రీనివాస్, ఎన్నికల కమిటీ సభ్యులు బొడుసు మహేష్ యాదవ్, పి.సాంబయ్య, గంధం శంకర్ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి

కాంగ్రెస్ అభ్యర్థి డా. రోహిన్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజల గుణపాఠం తప్పదని అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తాను నాన్ లోకల్ అని దుష్ప్రచారం చేస్తున్నారని. ఇది తప్పని అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన బర్కత్ పుర బిడ్డనని ఆయన స్పష్టం చేశారు. శనివారం బర్కత్ పుర లో తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ తనకు పోటీయే కాదని బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఛీదరిం చుకుం టున్నారని అన్నారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అహంకారంతో ప్రజలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పేదలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు ఈ ఎన్నికల్లో గెలిస్తే క్లీన్ అండ్ గ్రీన్ గా అంబర్‌పేట ను మారుస్తానన్నారు. ప్రతి డివిజన్లో కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. అంబర్‌పేటను నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల అండదండలతో విజయం సాధి ంచి తీరుతానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ పతాకాలను అమలు చేసి తీరుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీధర్ గౌడ్, రవికుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

లాస్య గెలుపు కోసం మహేశ్వర్‌రెడ్డి పాదయాత్ర



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత విజయం కోసం శనివారం బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి చిన్న తోకట్ట ఏషియన్ కాలనీ న్యూబోయినపల్లిలో ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నుండి భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానికులను కోరినట్లు తెలిపారు. కార్యక్ర మంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

ఆదివారం | నవంబర్ 05 2023 | www.navatelangana.com

మిని గోల్ఫ్‌లో తెలంగాణాకు రెండు బ్రాంజ్ మెడల్స్



నవతెలంగాణ-బేగంపేట్

37వ నేషనల్ గేమ్స్ మినీగోల్ఫ్ చాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణాకు చెందిన క్రీడా కారులు రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు సీడీఎం మల్లారెడ్డి, తెలం గాణ మినీ గోల్ఫ్ ప్రెసిడెంట్ కట్టా శ్రీను తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు గోవాలో ఈ పోటీలు జరిగాయి. శుక్రవారం జరిగిన మిక్స్ డ్ డబుల్స్ ఫైనల్లో మహేక్ సింగ్, చిన్న ముదిరాజ్‌లు ఈ బ్రా ంజ్ మెడల్ గెలుచుకున్నారు. అలాగే విమె న్స్ మిక్స్‌డ్ డబుల్స్‌లో కూడా మానస, వర్షలు బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా సీడీఎం మల్లారెడ్డి, తెలంగాణ మినీ గోల్ఫ్ ప్రెసిడెంట్ కట్టా శ్రీను, కార్య దర్శి శరదసింగ్ ఠాకూర్‌లు క్రీడాకారులను అభినందించారు.

అందంగా కనిపించాలంటే టోనీ అండ్ గై ఎస్సెన్సుయల్స్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రపంచ ప్రఖ్యాత బ్యూటీ అండ్ హెయిర్ సెలూన్ అయిన టోనీ అండ్ గై ఎస్సెన్సుయల్స్ నగరంలోతన కొత్త శాఖను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడం ఆనందంగా ఉందనీ ప్రొఫెషనల్ మేకప్ ఆర్టిస్ట్ అయిన ప్రొప్రైటర్ సరితా దండే తెలిపారు. శని వారం రాత్రి వారి మరో బ్రోచర్‌ను ప్రముఖ సినీ నటి హిమజ చేతుల మీదుగా అల్వాల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత జీవన శైలిలో సామాన్యులకు అందుబాటులోకి వరనున్న ధరల్లో అందగా కనిపించాలంటే టోనీ అండ్ గై ఎస్సెన్సుయల్స్ హెయిర్ స్టైలింగ్ నుంచి మేకప్, స్కిన్ కేర్,నెయిల్ ఆర్ట్ వరకు అన్ని రకాల సౌందర్య అవసరాలకు ఈ సెలూన్‌లో న్ స్టాప్ సొల్యూషన్ లభిస్తుందనీ ఆమె తెలిపారు. అల్వాల్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

అమీర్‌పేట్‌లో నూతన షోరూంను ప్రారంభించిన హీరో నవీన్‌చంద్ర



నవతెలంగాణ- బంజారాహిల్స్

అమీర్ పేట్లో శ్రీ లక్ష్మి లెజెండ్స్ అవుట్ ఫిట్టర్ వస్త్రాలయాన్ని శనివారం సినీ నటుడు హీరో నవీన్ చంద్ర ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ షో రూమ్ నిర్వాహకుడు రాజుతో తనకు కొన్ని సంవత్సరాల నుండి చాలా మంచి మిత్రుడని,ఈ షో రూమ్‌ను ప్రారం భించడం సంతోషంగా ఉందన్నారు.మంచి కలెక్షన్లతో యువతకు, చిన్నారులకు,పెద్ద వారికి అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలతో పాటుపుట్‌వేర్, డెనిమ్స్, టీషర్ట్స్‌వంటివి మంచి కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. తనకు ఈ మద్యే కొడుకు పుట్టా డని, షూటింగ్‌ల నుంచి విరామం సమయంలో కుటుంబంతో సహ ఈషో రూమ్ మరోసారి వస్తానని అన్నారు. అందరికీ నచ్చే విధంగా నూతన డిజైన్ లతో దుస్తులు ఈ షోరూంలో లభిస్తాయన్నారు. నిర్వాహకుడు రాజు మాట్లాడుతూ తనకు అత్యంత ఆత్మీ యుడు హీరో నవీన్ చంద్ర ఈ షాపును ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

చేనేత భవన్ కమీషన్ వేధింపులు తగదు...

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

చేనేత భవన్‌లో కొనసాగుతున్న నైపుణ్య శిక్షణా సంస్థ ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్స్ అసోసి యేషన్ ఫర్ ఎంఎస్ఎంఈ డెవలప్ మెంట్ (ఎమ్) సంస్థను ఖాళీ చేయాలంటూ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ కమిషనర్ బలవంతం చేస్తోందని ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్. డి.వి.వి.శ్రీ లక్ష్మీవాణి ఆరోపించారు. ఈ మేరకు ఆమె బేగంబజార్ పోలీసుస్టేషన్‌లోచేనేత భవన్ అధికారు లపై ఫిర్యాదు చేసి ప్రసంగించారు. చేనేత భవన్ ఉద్యోగులు తమ సంస్థ దగ్గరకు వచ్చి దౌర్జన్యానికి పాల్పడటమే కాకుండా తమపై అక్రమ కేసులు బనాయించడాన్ని తప్పుబట్టారు. సరిగా అద్దె చెల్లించలేదన్న ఒక కారణాన్ని సాకుగా చూపి తన సంస్థను ఖాళీ చేయించి తమకు అనుకూలమైన వారికి అప్పగించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. 2011వ సంవత్సరం నుంచి తమ సంస్థ ద్వారా మూడు లక్షల మందికి పైగా 32 రకాల కోర్సుల్లో తర్ఫీదును ఇచ్చి మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దినట్లు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, నిర్వాహిక మహిళలకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పిస్తున్న తమ సంస్థను ఖాళీ చేయాలంటూ వేధింపులకు తగదని, తమపై అక్రమంగా బనాయించిన కేసులను తొలగించాలని , తమ సంస్థలోకి చొరబడి విచక్షణను కోల్పోయి ఇష్టానుసారంగా ప్రవర్తించిన చేనేత భవన్ అధికారులు, ఉద్యోగులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మాగంటి గోపీనాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం

- కాలనీ వాసులు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్, వెంగల్‌రావునగర్ డివిజన్‌లోని సాయిరామ్ గార్డెన్స్ కాలనీ అసోసియేషన్ వారితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పనితిరు, డివిజన్‌లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తు గ్రూప్ సమావేశాన్ని నిర్వహించారు. కాలనీ వాసులు సమస్యలు వివరించారు. వెంటనె ఎమ్మెల్యే స్పందించి అధికారులతో మాట్లాడి త్వరలో పూర్తి పరిష్కారం అందించేల కాలనీవాసులకు హామీ ఇచ్చారు. హైదరాబాద్ ప్రతి ఒక్కరు చాలా సంతోషంగా ఉన్నారని, ఇతర దేశాల నుంచి వలస హైదరాబాద్‌కు వస్తున్నారన్నారు. రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ప్రతి గల్లీ ప్రతి గడప గులాబీ మయంతో మరోకసారి ప్రజలు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి కేసీ ఆర్‌కు హ్యాట్రిక్ విజయం అందజేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియో జకవర్గం నుంచి పోటీ చేస్తున్నా నాకు కూడా హ్యాట్రిక్, ఇస్తారు అని కోరు కొంటున్నాను. ఈ కార్యక్రమంలో శాలివాహన కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు భవానీ ,కార్యదర్శి బ్రహ్మారెడ్డి,ధర్మేందర్ దాస్ కాలనీ వాసులు అందరూ పాల్గొన్నారు.

హ్యాష్ ఆయిల్ అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

- చిన్న సైజు యాష్ బాటిల్స్..ఒక సెల్ ఫోన్ స్వాధీనం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

గత సంవత్సర కాలంగా,ఏపీఅల్లూరి సీతా రామ రాజు జిల్లా నుండి హైదరా బాదుకు హ్యాష్ ఆయిల్ తీసుకొని వచ్చి సిటీలోని అనేక పరిసరాలలో ఎక్కువ ధరకు అమ్ము తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా వారు వివరాలను వెల్లడిస్తూ గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన బత్తుల జగదీశ్ రెడ్డి, తండ్రి కోటిరెడ్డి(30)ని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేయడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం హైదరాబాదు మాదాపూర్‌లోని ఎమ్ గోస్ బాయ్స్ హాస్టల్లో ఉంటూ శాఫ్‌కోచింగ్ తీసు కుంటూ, డ్రగ్స్ యాష్‌ఆయిల్ దందా చేస్తున్నట్లు గుర్తించారు. అతని నిఘా పెట్టి అరెస్టు చేసినట్లు తెలిపారు. అతను వద్దనుండి 5ఎంఎల్ చిన్న సైజు 82 బాటిల్స్, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ 3 లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలి పారు. అతనిపై జూబ్లీహిల్స్ పోలీసులు ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. అనంతరం జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర ప్రసాద్ ఆధ్వ ర్యం లో నిందితుడిని అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. యువకులు, విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారని ,తల్లి దండ్రులు గమనించి నెం.8712 671111 కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

దేశం గర్వించే స్థాయికి చేరుకోవాలి





- హైకోర్టు న్యాయమూర్తి ఈవీ వేణుగోపాల్

నవతెలంగాణ-బేగంపేట్

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుని దేశం, కుటుంబం గర్వించే స్థాయికి చేరుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి ఈవీ వేణుగోపాల్ అన్నారు. శనివారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్‌లో రుక్మిణీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ 5వ వార్షికోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అందివచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో చేతి వేళ్లపైనే సమస్త సమాచారం ఉందని దాన్ని మంచికి ఉపయో గించుకుని మరింత విజ్ఞానాన్ని పొందాలన్నారు. విద్యార్థి దశలో విద్యతో పాటు సమాజ సేవ, కళలు తదితర అంశాల్లో కూడా వారిని ప్రోత్సహించాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి నమ్మకం అని దేశానికి, సమాజానికి ఉపయోగపడేలా తయారవ్వాలన్నారు. ఇటీవల చంద్రయాన్-3 విజయవంతం కావడం మనదేశ సాంకేతిక పరిజ్ఞానం ఏమిటో ప్రపంచ దేశాలకు తెలిసిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. ఈ కార్యక్ర మంలో కళాశాల కృష్ణారావు డైరెక్టర్లు నాగరాజు, వికాస్,ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలు ధరించండి : పింకీ రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

సంస్కృతి సాంప్రదాయాల ఆధునిక వస్త్రాల మేలు కలియక చేనేత వస్త్రాలు ఫ్యాషన్, సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులు పింకిరెడ్డి అన్నారు. బంజారాహిల్స్‌లో విలేకర్ల సమా వేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫ్రాంటియర్ రాస్ స్టోర్‌ను నిర్వాహకుడు సుధారెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ మేరకు శని వారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత నగర ఫ్యాషన్ ప్రియుల జీవన శైలికి అలాగే వారి మనస్సు దోచే వస్త్ర నిలయంగా ఈ స్టోర్ నిలుస్తుందని తెలిపారు. రాస్ కేవలం స్టోర్ మాత్రమే కాదని,ఇది కళాత్మ కత సంస్కృతి, సాంప్రదాయ వస్త్రాలకు వేదిక అని ఆ స్టోర్ డైరెక్టర్లు అమీర్, హమీదాలు పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | నవంబర్ 05 2023 | www.navatelangana.com

మ్యానిఫెస్టో పథకాలు వివరిస్తూ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ శనివారం రహమత్ నగర్ డివిజన్‌లోని అమర్ పాయింట్ హోటల్ వీధి, బంగారు మైసమ్మ దేవాలయం, సంతోష్‌గిరిలో వివిధ గల్లీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారరథం పై ప్రచా రం చేస్తు, కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమల గురించి, కొత్తగా ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోలోని పథకాలు గురించి అందరికి వివరిస్తూ ముందుకు సాగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికీ డివిజన్‌లోని ప్రజలు అందరు పూర్తి మద్ధతు తెలుపుతు ప్రతి గడప నీరాజనాలుతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, అరుణ్, రాకేష్, నజీర్, ఫయాజ్, చేపల కృష్ణ, జబ్బార్, వినోద్, లియాకత్, ఫ్రాంక్లిన్, విశాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బండ మైసమ్మనగర్ సమస్యలన్నీ తీర్చినా..

- నన్ను గెలిపించే బాధ్యత మీదే..!

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్.

నవతెలంగాణ-బేగంపేట్

బండ మైసమ్మ నగర్ వాసుల సమస్యలన్నీ తీర్చానని తనను గెలిపించే బాధ్యత మీదేనని సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన బన్సీలాల్‌పేట డివిజన్ బీజేఆర్ నగర్, ముస్లీం బస్తీ, బండ మైసమ్మనగర్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రాం, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రచారంలో ప్రజలు నీరాజనాలు పలికారు. ప్రతి ఇంటి వద్ద మంత్రికి శాలువాలు కప్పి మంగళ హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ముస్లిం బస్తీలో మహిళలు మంత్రిని ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించారు. తమ బస్తీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి మా కష్టాలు తొలగించిన కారు గుర్తుకే తమ ఓటు అంటూ ముక్తకంఠంతో ప్రకటించారు. తమ బస్తీలో



బీఆర్ఎస్‌కు తప్ప ఇతర పార్టీలకు చోటు లేదని నినాదాలు చేశారు. అదేవిధంగా బన్సీలాల్ పేటడీ క్లాస్‌లో, జిన్నారం ఇండ్ల వద్ద మహిళలు, స్థానిక ప్రజలు సాదర స్వాగతం పలికారు. బండ మైసమ్మ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఇండ్ల పై నుండి మంత్రిపై పూల వర్షం కురిపించారు. ముందుగా స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి కూపాల లాంటి ఇరుకైన ఇండ్లలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతుండటం చూసి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఉచితంగా నిర్మిం చినట్లు చెప్పారు. స్థానిక ప్రజల కోరిక మేరకు సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మీ సమస్యలు అన్ని పరిష్కరించి అభివృద్ధి కి ఎంతో కృషి చేసిన తనను కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి వెంట ప్రచారంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, డివిజన్ అద్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ప్రేమ్, లక్ష్మీపతి, బలరాం, కృష్ణ, రమణ, ఫహీం, అబ్బాస్, రజాక్, కుమార్ యాదవ్, జ్ఞాని, కమల్ కుమార్, సాయి, రాజేందర్, లంక రాజు, నాగభూషణం తదితరులు ఉన్నారు.

అన్ని వర్గాల ఆదరణతో హ్యాట్రిక్ తథ్యం

- పద్మారావుగౌడ్‌కు చిలకలగూడలో గజమాలలు, హారతులతో స్వాగతం

నవతెలంగాణ-ఓయు

సికింద్రాబాద్ పరిధిలో అన్ని వర్గాల ఆదరణ తమకే ఉందని, ప్రజలతో నిరంతర సంబంధాలు, అనుబంధాలను కొనసాగిస్తున్నామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్ని కల ప్రచారంలో భాగంగా తీగుల్ల పద్మారావు గౌడ్ శనివారం సితాఫల మండీ కార్పొరేటర్ సామల హేమతో సితాఫలమండీ డివిజను పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రతి గడపకు వెళుతూ ఓటర్లను కలుసుకొని తమకు మద్దతు తెలపాలని అభ్యర్థించారు. చిలకల గూడ, బడీ మసీద్ ఏరియా, చోటి మసీద్, ఎరుకల బస్తీ, లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రి, కింది బస్తీ, భవానీ నగర్, అన్నా నగర్ తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతీ బస్తీలో ప్రజలు పద్మారావు గౌడ్‌కు ఘన స్వాగతం పలికి తమ మద్దతును ప్రకటించారు. కార్పొరేటర్ సామల హేమతో పాటు కార్పొరేటర్లు కంది శైలజ, రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి, బీఆర్ ఎస్ యువనేతలు సితాఫలమండీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మైనారిటీ



నేతలు ఈ పాదయాత్రకు తరలివచ్చి బీ ఆర్ ఎస్ కు, పద్మారావు కు అనుకూల నినాదా లతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ. అన్ని వర్గాల ప్రజలకు ఉప కరించే కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఎన్నికల్లో భారీ ఆధిక్యతను సాధించుకుంటామని, ఓటర్లు తమనే ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పై నిరంతరం శ్రమించిన తమకే ప్రజల నుంచి ఒతులు అడిగే నైతిక హక్కు ఉందన్నారు.

- **బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు**

సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అభ్యర్థిత్వానికి మద్దతుగా తెలుగు దేశం పార్టీ నుంచి పలువురు సీనియర్ నాయకులు శనివారం బీఆర్ఎస్ లో చేరారు. చిలకలగుడా కు చెందిన సీనియర్ నాయకుడు మల్లేష్ యాదవ్, కనకయ్య, నర్సింగ్ యాదవ్ పద్మారావు గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పద్మారావు గౌడ్ సాద రంగా స్వాగతం పలికి పార్టీలోకి ఆహ్వానించారు.

జోరుగా ఆదం సంతోష్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-ఓయూ

నియోజకవర్గ బిడ్డగా నన్ను ఆదరించండి అభివృద్ధి చేస్తాను అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం లాలాపేటలోలోని పలు ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇసుకబావి నుంచి ప్రారంభమైన ప్రచారం ఇంది రానగర్ సత్య నగర్ సిరిపూర్ కాలనీ చంద్రబాబు నగర్‌లక్ష్మీ నగర్ లాలాపేట ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీలోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే తీరు వల్లే నియోజకవర్గంలో సమస్యలు పేరుకుపో యాయని ఆరోపించారు. తార్నాక డివిజన్ సాయి నగర్‌లో నిర్మించిన డబల్‌బెడ్‌రూమ్ ఇళ్లను ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తి చేయలేదన్నా రు. స్థానికుడిగా నియోజకవర్గం ప్రజల స్థితిగతులు తెలిసిన వ్యక్తినైనా నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు ఆయనకు ఎదురొచ్చి మద్దతు పలికారు.అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. సంతోష్ కుమార్ ను గెలిపించి తీరుతామమంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాద్ గౌడ్, రాంలాల్, శ్రీను, కిషోర్, అనిల్ కుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్ని కులాలకు న్యాయం జరిగింది

- మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డికి కేసీఆర్ అన్ని విధాలా న్యాయం చేస్తారు
- బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హామీ



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిమాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం యూసఫ్‌గూడలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం యూసుఫ్ గూడా లోని మహమూద్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డికి చాలా అన్యాయం చేసిందని అందుకు మనస్థాపం చెంది బీఆర్ఎస్ పార్టీలో చేరటం శుభపరిణామమని, విష్ణువర్ధన్‌రెడ్డి నాకంటే ముందుగానే కాంగ్రెస్ పార్టీలో ఎమ్మె ల్యే అయ్యాడని, అదే విధంగా తన తండ్రి పీజేఆర్ ఎంతో సీనియర్ నాయకుడని, తెలంగాణ పోరా టంలో పోరాడిన యోధుడు అని అన్నారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాకు అవమానం చేసిందని టిక్కెట్ కోసం మూడు కోట్లు కాంగ్రెస్ అధిష్టానం నాయకుడు అడిగారని స్టేజి మీద బహిరంగంగానే తెలిపారు. వెంటనే హరీష్‌రావు, కేటీఆర్ ఫోన్ చేసి పిలిచి బీఆర్ ఎస్‌లో చేరాలని నీకు మంచి భవిష్యత్ కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. మాగంటి గోపీనాథ్ అన్నకు అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపించాలని నిర్ణయించుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.30న జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు వేసి 50వేల మెజార్టీతో గోపీనాథ్‌ను గెలిపిం చుకుందామన్నా రు. ఈకార్యక్రమంలో జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌ఛార్జి కట్టెల శ్రీని వాస్ పాల్గొని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డి, షేక్ అబ్దుల్ సోహైల్, కార్పొరేటర్ లు రాజకుమార్ పటేల్, దేదీప్య రావు, సిఎన్‌రెడ్డి, సంతోష్, బాల ప్రకాష్, సంజీవ, షరీఫ్ కురిషి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటాం : వి. శ్రీనివాస్ కుమార్

నవతెలంగాణ-ఓయూ



తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయం ప్రకారమే నడుచుకుంటామని టీడీపీ నాయకులు తెలియజేశారు. శనివారం సికింద్రాబాద్ నియోజవర్గం తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం శని వారం నియో జకవర్గం ఇన్‌ఛార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ అధ్వర్యంలో బౌద్ధనగర్‌లోని తన నివా సంలో నిర్వహిం చారు.ఈ సమావేశంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయం ప్రకారమే నడుస్తామని ఏకగ్రీవంగా తీర్మా నం చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ ఐదు డివిజన్స్ అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షులు,గరిగే ప్రవీణ్ , తార్నాక డివిజన్, గండికోట విజయ్ కుమార్, మెట్టుగుడ డివిజన్ అధ్యక్షులు తడక వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శులు ,రమేష్, లక్ష్మన్ ముదిరాజ్ , సీనియర్ నాయకులు పరిటాల విజయ్ సార్, రాష్ట్ర నగర డివిజన్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు డివిజన్‌లలో తలసాని ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-బేగంపేట

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు అత్తిలి అరుణ శ్రీనివాస్‌గౌడ్,డివిజన్ నాయకులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం రామ్‌గోపాల్‌పేట డివిజన్ పరిధిలో పాన్‌బజార్, విక్టోరియారాణిగంజ్, లాలాటెంపుల్, ఓల్డ్‌గాస్ మండి బస్తీలలోఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.రూ.400లకి గ్యాస్ సిలిండర్ అందజేస్తామని, మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో, బీజేపీ దళిత మోర్చా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బచ్చలి కమల్, యువ మోర్చా ఉదయ్ అలాగే కాంగ్రెస్ నాయకుడు బచ్చలి రాకేష్‌తో పాటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో, చరిత్రాత్మకమైన పనులు జరిగాయన్నారు. ఇందుకు నిదర్శనమే బాలానగర్ ఫ్లై ఓవర్ ,బేగంపేట స్మశాన వాటిక, గల్లి గల్లీకి రోడ్లు మంచినీరు మొదలగు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎంతోమందికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఇంత అభివృద్ధికి నిదర్శనంగా మారిన నాయకుల ఆధ్వర్యంలో పనిచేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరామని తెలిపారు.

వివేకానంద్‌ను గెలిపించుకోవడమే లక్ష్యం



● మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, కేపీ వివేకానంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యమని మేయర్ నీల గోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గాయత్రి టవర్స్ వద్ద విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద నాయకత్వాన్ని బలపరుస్తూ ముచ్చటగా మూడో సారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ అధ్యక్షులు ఆయా డివిజన్ అధ్యక్షులు ఎమ్ఎన్‌సి అనుబంధ కమిటీల సభ్యులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,పెద్దలు, పార్టీ కుటుంబ తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లికి మద్దతుగా కాంగ్రెస్‌లో బీజేపీ సభ్యులు చేరిక



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్‌లో సామల సాయినాథ్, బాలచందర్, అరుణ్, సాయినాథ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నుండి సుమారు 100 మంది ఎమ్మెల్యే మైనంపల్లి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఆరు పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆర్.కె.పురం చెరువు సుందరీకరణ పనులు జరుగుతున్నాయని సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ గౌడ్, సనాది శంకర్, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్కే నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటు గెలిపించలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సతిష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, జీడి సంపత్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు సోమశేఖర్, సిరిగిరి రాజు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను మరోసారి గెలిపించుకోవాలి..



● కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్, కె.పి. హెచ్.బి కాలనీ రోడ్ నెంబర్ 3లో కార్పొరేటర్ పగుడాల శిరిష బాబురావు డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సీఎం కేసీఆర్ అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే కృష్ణారావును భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు పరిచిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేష్ చౌదరి, ఇన్‌చార్జి కంచంపల్లి నాగరాజు, ప్రకాష్, ముత్యపాగ శ్రీనివాస్, బండి సుధ, సావిత్రి, రంగమోహన్, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కృష్ణారావుకు ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు ఏంఐఏం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణారావు గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ముస్లిం మైనారిటీ వర్గాలకు అన్ని డివిజన్లలో పెద్దపీట వేశారన్నారు. ముస్లిం మైనారిటి ప్రజల కొరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో మైనారిటీ స్కూల్స్, హాల్స్, గ్రేవ్ యార్డ్ నిర్మించి అధినేత కేసీఆర్ పెద్ద మనసు చాటుకున్నారనీ ఎంఐఎం నాయకులు అన్వర్ అన్నారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని సమస్యలు తెలుసుకొని పరిష్కరించే మాధవరం కృష్ణారావు ని ముచ్చటగా మూడో సారి కూడా గెలిపిస్తామని నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల ఎంఐఎం పార్టీ నాయకులు ముక్త కంఠంతో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గుర్తుంచుకొని కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపినందుకు ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీకి ఆ పార్టీ నాయకులకు ఎమ్మేల్యే కృష్ణారావు ధన్యవాదములు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఓడించాలి



● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ ఇందిరాగాంధీ పురంలో డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో భారీ ర్యాలీకి హాజరైన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు అధికార పార్టీ నియోజకవర్గ ప్రజల ఆత్మ గౌరవానికి అధికార పార్టీ అహంకారానికి మధ్య జరుగుతున్నాయని అన్నారు. ప్రజలు ఆత్మ గౌరవం వైపు నిలబడి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. తొమ్మిదిన్నరేండ్ల పాలనలో ప్రజలకు బీఆర్ఎస్ చేసింది శూన్యమన్నారు. మోస పూరిత పాలన చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ, మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టిస్తుంది: కార్పొరేటర్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సునామీ ఫలితాలతో ప్రభంజనం సృష్టిస్తారని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్‌లో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం లో జోష్ పెంచారు. బీఆర్ఎస్ అభ్యర్థి కెపి. వివేకానంద్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందజేస్తూ సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారన్నారు. బీఆర్ఎస్ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, సీనియర్ నాయకులు ఎత్తారి మారయ్య, బొగ్గుల సురేష్, వై.యాదగిరి, నర్సింగ్ రావు, మహిళా నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com

రెండో రోజు కూడా నామినేషన్లు నిల్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ షురూ అయినప్పటికీ కుత్బుల్లాపూర్‌లో ఇప్పటివరకు కనీసం ఒక్క నామినేషన్ దాఖలు కూడా కాలేదు. మొదటిరోజు శుక్రవారం, రెండవ రోజు శనివారం అభ్యర్థులేవరూ కూడా నామినేషన్ వేయలేదని కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు తెలిపారు. ఎన్నికల కార్యాలయంలో రెండో రోజు కూడా రాజకీయ సందడి కనిపించలేదు. (ఈ ఆదివారం తప్ప) ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నారు. ఈనెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. అభ్యర్థులు నామినేషన్ దాఖలకు సుముహూర్తం చూసుకొని నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

అహ్మద్ అలీ సేవలు మరువలేనివి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మృతి చెందిన హెచ్ఈవో ఎండీ అహ్మద్ అలీ సేవలు మరువలేనివి అని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామి కొనియాడారు. ఎండీ అహ్మద్ అలీ సంతాప సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ఓ అహ్మద్ అలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి అలీ అంకిత భావం, నిబద్ధతను ప్రశంసించారు. తీవ్ర ఆరోగ్యం, సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ మహ్మద్ అలీ ఎప్పుడూ విధిని కోల్పోలేదన్నారు. అతని ఆదర్శప్రాయమైన సేవ నుంచి ప్రేరణ పొందాలని ప్రతి ఒక్కరిని ప్రోత్సహించారని తెలిపారు. అహ్మద్ అలీ కుటుంబానికి రావాల్సిన ప్రభుత్వ ఆర్థిక సహాయ ప్రక్రియను వేగవంతం చేయాలని వైద్యాధికారికి సూచించారు.

శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

కీసర డివిజన్ ఉప జిల్ల వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ నారాయణరావుతో కలిసి డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాథస్వామి శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సమయపాలన పాటించడం, జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ఎన్‌సీడీ, మాత-శిశువు ఆరోగ్య కార్యక్రమాలను నిశితంగా పర్యవేక్షించడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, అధిక ప్రమాణాలను నిర్వహించడం ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించాలని సూచించారు.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు భద్రతా ఏర్పాట్లు

- అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- సీపీ డిఎస్ చౌహాన్ ఐపీఎస్



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల మీద రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల వ్యయ పర్యవేక్షకులు అధికారులతో రాచకొండ కమిషనర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా రాచకొండ కమిషనర్ డి.ఎస్ చౌహాన్ ఐపీఎస్, సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్, రాచకొండ జాయింట్ కమిషనర్ తరుణ్ జోషి, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ అవినాష్ మహంతి, రంగారెడ్డి కలెక్టర్ భారతి, మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ పొట్రులు ఎన్నికల పర్యవేక్షకులు ప్రేమ్ ప్రకాష్ మీనా, ప్రియ రంజన్ శ్రీ వాస్తవ, శంకర్ గుప్త, వినోద్ కుమార్, ఎక్సైజ్ శాఖ , జీఎస్టీ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి మేడ్చల్, మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల అధికారులు, రాచకొండ పోలీస్ కమిషనరేట్, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో తీసుకున్న భద్రతా చర్యలు, అవసరమైన చోట్ల ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, అక్రమ నగదు తరలింపు, నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న అక్రమ మద్యం వంటి వాటి మీద నమోదు చేసిన కేసులు నమోదు గురించి చర్చించారు. రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్‌తో పాటు, సమావేశానికి హాజరైన ఇతర అధికారులు తమ తమ శాఖల తరపున చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న భద్రతా చర్యల గురించి వివరించారు. రాచకొండ, సైబరాబాద్‌ల పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను పకడ్బందీగా, పారదర్శకంగా, కెమెరాలను ఏర్పాటు చేసి, అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి తనిఖీలు నిర్వహించామని తెలిపారు. సరైన వివరాలు లేకుండా తరలిస్తున్న పరిమితికి మించిన అక్రమ నగదును ఎక్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో సీజ్ చేయించి ప్రొసీజర్ ప్రకారం డిస్ట్రిక్ట్ సర్వైలెన్స్ టీం, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీం లు విధుల్లో సక్రమంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ దరావత్ జానకి ఐపీఎస్, ఎల్‌బి నగర్ డీసీపీ సాయి శ్రీ, ఆదాయ పన్ను, జీఎస్టీ శాఖ, ఎక్సైజ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయండి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి శనివారం బాలానగర్ డివిజన్‌లోని వివిధ కుల సంఘాలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా చిత్తారమ్మ డబుల్ బెడ్ రూమ్, ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్, విశ్వకర్మ సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, సీనియర్ సిటిజన్స్, నాయి బ్రాహ్మణులతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలానగర్ వాసులు పడుతున్న ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టే విధంగా రూ. 400 కోట్లతో ఫ్లై ఓవర్ నిర్మాణం చేశామని, అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో నిరుపేదలును ఆదుకునే ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అత్యధిక శాతం పరిశ్రమలు ఉన్న బాలానగర్ ప్రాంతంలో ఒకప్పుడు విద్యుత్ సమస్యతో కార్మికులకు ఉపాధి లేక అల్లాడిపోయేవారని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. 24 గంటలు విద్యుత్ అందిస్తూ అటు పరిశ్రమల యజమానులకు ఇటు కార్మికులకు ఇబ్బంది లేకుండా చేసిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనతేనన్నారు. రోడ్డు, విద్యుత్, మంచినీటి సౌకర్యాలు కల్పించామని ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో బాలానగర్ ప్రాంతాన్ని ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, శాకయ్య, సుధాకర్ రెడ్డి, వేణుగోపాల్ రావు(రాజు), నవీన్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులకు హాజరు కాని వారిపై చర్యలు

- ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పకుండా పాటించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ఎన్నికల శిక్షణా తరగతులకు హాజరు కాని అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. రామాంతపూర్‌లోని ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ఈ ఎన్నికల శిక్షణా శిబిరాన్ని పరిశీలించి శిక్షణా తరగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల కోసం చేపట్టాల్సిన విధులు, తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఈ శిక్షణకు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తప్పకుండా తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. హాజరు కాకపోతే ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో మున్ముందు ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తప్పకుండా ఎన్నికల శిక్షణా తరగతులకు హాజరు కావాలని సూచించారు.

ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై పరిశీలకులకు ఫిర్యాదు చేయొచ్చు

జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎవరైనా ఎన్నికల వ్యయ పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శనివారం జిల్లాకు వచ్చిన ఎన్నికల పరిశీలకుల వివరాలను కలెక్టర్ తెలియజేశారు. మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్ నియోజకవర్గాలకు వ్యయ పరిశీలకులు ప్రేమ్ప్రకాశ్ మీనా (7337047773), కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాలకు వ్యయ పరిశీలకులు బాలా సాహెబ్ బాపూరావు ఉన్నారని తెలిపారు. ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయాలనుకునే వారు అబ్జర్వర్ సెల్ నెంబర్ 7337047774 కు ఫోన్ చేయవచ్చన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని తన నివాసంలో రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు శ్రీ కె.యం.ప్రతాప్ , కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హన్మంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ నాయకులను, కార్యకర్తలను ఏకం చేసి, సమిష్టిగా అందరూ కలిసి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.

సూరారం 129 డివిజన్ సోనియా గాంధీ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ గడపగడపకి ప్రచార కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, స్థానిక నాయకులు నగేష్ రాణి, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్





మల్కాజిగిరి నియోజకవర్గం 139 ఆనంద్ బాగ్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగ రావు ఆధ్వర్యంలో శనివారం నాడు గడప గడపకు వెళ్లి ప్రచారం చెశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నందికంటి శ్రీధర్ పాల్గొన్నారు. మర్రి రాజశేఖరెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేకూరి రామ్మోహన్, సూర్య ప్రకాష్, విజయలక్ష్మి, వాయిద్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-మల్కాజిగిరి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com

బొడ్రాయి పండుగలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేతలు



నవతెలంగాణ-కీసర

కీసర మండల కేంద్రంలో జరుగుతున్న బొడ్రాయి పండుగ ఉత్సవాలలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌లు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, గ్రామ అధ్యక్షులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్, బీసీసెల్, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాష్‌మీనా, బాలా సాహెబ్ బాపూరావు





నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేప థ్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్ వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాశ్‌మీనా, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి వ్యయ పరిశీలకులు బాలా సాహెబ్ బాపూరావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, సహాయ వ్యయ పరిశీలకు లు, ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీవీటీ, ఎంసీసీ, టీమ్స్ ఎన్నికల విభాగం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు నిఘా బృందాలు, అకౌంటింగ్ బృందాలతో సమావేశం నిర్వహించి, ఎన్నికల వ్యయ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, షాడో టీమ్, వాహనాల తనిఖీల తదితర వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల్లో వ్యయ పర్యవేక్షణ ఎంతో ముఖ్యం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి రూ. 40 లక్షల వ్యయ పరిమితి ఉందన్నారు. అభ్యర్థుల ఖర్చు విషయమై రిజిస్టర్లు నిర్వహించాలని, వ్యయ పరిశీలన బృందం అభ్యర్థుల వ్యయంపై షాడో రిజిస్టర్లు నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజూ రోజువారి నిర్వహణపై రిజిస్టర్లు చేపటాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ప్రతిరోజూ సమర్పించే నివేదికల కాపీ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీవో శ్రీనివాస మూర్తి, డీటీవో నర్సింహ పాల్గొన్నారు.

ఎన్నికలు పశాంతంగా నిర్వహించేదుకు చర్యలు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ జిల్లా వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాష్‌మీనా, బాలా సాహెబ్ బాపూరావుకు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మీడియా సర్టిఫికెట్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)ని పరిశీలించి అందులో జరుగుతున్న సోషల్ మీడియా, పెయిడ్ ఆర్టికల్స్, న్యూస్ రికార్డింగ్స్, అభ్యర్థుల యాడ్స్ సర్టిఫికేట్లు, తదితర వివరాలను కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక, ఇతర మాధ్యమాల్లో వచ్చే రాజకీయ ప్రకటనలను పర్యవేక్షిస్తున్నామన్నారు. 24 గంటలు పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని వివరించారు. జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ చేసి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. మోడల్ కండక్ట్ కోడ్ (ఎంసీసీ), గ్రీవెన్స్ కమిటీలను పరిశీలించి అందులో జరుగుతున్న పనుల వివరాలను కలెక్టర్ వ్యయ పరిశీలకులకు వివరించారు. ఎన్నికల గురించి అధికారులకు ఇప్పటికే పలు రకాల శిక్షణనిచ్చామని, ఈ విషయంలో అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉన్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల శిక్షణా తరగతులు, ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వివరించగా.. ఎన్నికల వ్యయ పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

అస్తవ్యస్థ పాలనలో ప్రజలు అవస్థలు



- డ్రయినేజీ నీరు నేరుగా కాలనీలోకి
- అధికారంలోకి రాగానే సమస్యకు శాశ్వత పరిష్కారం
- కాంగ్రెస్ మేడ్చల్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ పాలన అస్తవ్యస్థంగా ఉందని కాంగ్రెస్ మేడ్చల్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలో పీర్జాదిగూడ నగర అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పర్యటించారు. బోడుప్పల్ మున్సిపల్‌లోని చెంగిచెర్ల, చింతల చెరువు పక్క నుండి 10 ఫీట్ల కాలువ తవ్వి డ్రయినేజీ వాటర్‌ను ఫిర్జాదీగూడలోని 1వ వార్డు అయోధ్యనగర్ కాలనీలోకి నేరుగా మరలిస్తున్నారు. నాలుగైదు రోజుల నుండి ఒకటో వార్డు ప్రజలు దుర్వాసన భరించలేక అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. సమస్యను తుంగతుర్తి రవి మేడ్చల్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో సందర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని భరోసానిచ్చారు. అనంతరం కాలనీవాసులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఉన్నత అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో నామినేషన్ దాఖలు ఇలా..



అసెంబ్లీ నియోజకవర్గం	అభ్యర్థి	పార్టీ
1. మేడ్చల్	శ్రీధర్‌రెడ్డి జిన్న	స్వతంత్ర అభ్యర్థి
2. మేడ్చల్	ప్రవీణ్‌కుమార్‌రెడ్డిగౌని	స్వతంత్ర అభ్యర్థి
3. మల్కాజిగిరి	జాజుల భాస్కర్	శ్రమజీవి పార్టీ
4. మల్కాజిగిరి	చుండి శోభన్‌బాబు	తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ
5. మల్కాజిగిరి	వి.ప్రసన్న నాయుడు	బీజేపీ
6. కూకట్‌పల్లి	చంద్రశేఖర్ కలిక	స్వతంత్ర అభ్యర్థి
7. కూకట్‌పల్లి	మామిళ్ల ఆనంద్	ఇండియా ప్రజాబంధు పార్టీ
8. ఉప్పల్	రేవు చిన్నధన రాజు	స్వతంత్ర అభ్యర్థి
9. ఉప్పల్	ఎం.మల్లేశం	తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ
10. ఉప్పల్	క్రిరి వెంకోజీరావు	స్వతంత్ర అభ్యర్థి
11. ఉప్పల్	మంజుల ఉప్పల	స్వతంత్ర అభ్యర్థి
12. ఉప్పల్	అలమూరి తిమ్మయ్యచారి	పేరండి పార్టీ ఆఫ్ ఇండియా

కాంగ్రెస్ గెలుపు తథ్యం : వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని, మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని మేడ్చల్ అసెంబ్లీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య) అన్నారు. శనివారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు జి.సమత యాదవ్ 100 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహరెడ్డి అధ్యక్షతన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పొన్నం తరుణ్‌గౌడ్ నేతృత్వంలో వజ్రేష్ యాదవ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీ 8వ డివిజన్ ప్రధాన కార్యదర్శి విక్రమ్‌తో పాటు వంద మంది కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, విజయ్ యాదవ్, దిలీప్‌రెడ్డి, రవిగౌడ్, వెంకటేష్ గౌడ్, జానీ యాదవ్, శ్రీనివాస్, ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తోటకూర వజ్రేష్ యాదవ్‌ను గెలిపించండి : శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-కీసర

మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి ఓటర్లను కోరారు. నాగారం మున్సిపాలిటీలో పార్టీ నేతలతో కలిసి ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ అవినీతిని ఎండగట్టాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.

ప్రజల్లో భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-కీసర

ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా ప్రజల్లో భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని మల్కాజిగిరి డీసీపీ జానకి తెలిపారు. శనివారం కీసర మండలం అహ్మద్ గూడలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో కేంద్ర బలగాలు, పోలీస్‌లతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతంలో పోలీస్‌లు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కుషాయిగూడ ఏసీపీ రవీందర్ ,కీసర సీఐ వెంకటయ్య, ఎస్ఐ మధు తదితరులు పాల్గొన్నారు.

బండారి లక్ష్మారెడ్డికి టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి కాప్రా టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సంపూర్ణ మద్దతు పలికారు. శనివారం సైనిక్‌పురి క్యాంప్ కార్యాలయంలో బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మెకానిక్ ఆసోషియోషన్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి భరోసా ఇస్తున్న బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తీర్మానం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచాక టూ వీలర్ మెకానిక్ కుటుంబాలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, యూనియన్ కార్యాలయం, ఆరోగ్య గుర్తింపు కార్డుల జారీ, బీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలి : బొంతు శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ అన్నారు. శనివారం బండారికి మద్దతుగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని మహాలక్ష్మి కాలనీ, వీ.ఎన్‌రెడ్డి నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

చేముటూరి మురళీ కృష్ణకు జీవితకాల సాఫల్య పురస్కారం అందజేత



నవతెలంగాణ-కాప్రా

ఈసీఐఎల్ విశ్రాంత ఉద్యోగి, హైదరాబాద్‌కు చెందిన మురళీకృష్ణ చేముటూరికి 23వ వార్షిక ఏషియన్ లీడర్‌షిప్ సదస్సులో జీవితకాల సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేశారు. దుబాయిలో నిర్వహించిన ఈ సదస్సులో రాజ కుటుంబానికి చెందిన రాజకుమారి 63 పురస్కారాన్ని ఆయనకు అందజేశారు. 73 ఏండ్ల మురళీ కృష్ణ ఈ పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. భారతీయ సాఫ్ట్‌వేర్ నిపుణుడిగా ఆయన ప్రపంచ ప్రఖ్యాతి చెందారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి ఆయన చేసిన కృషికి ముంబైలోని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఐటీ ఇన్నోవేషన్, ఎక్సలెన్స్ అవార్డును కూడా అందుకున్నారు. కంప్యూటర్‌పై ఆయన రాసిన పుస్తకాలు 20 దేశాల్లోని 60 యూనివర్సిటీల్లో ప్రస్తుతం అమల్లో ఉన్నాయి.

అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు "అక్షర గ్రామోత్సవ్" కార్యక్రమం



నవతెలంగాణ-కాప్రా

గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవన విధానం, వారి నేపథ్యం నేటి తరానికి అర్థమయ్యేలా చెప్పడం కోసం అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ ఏఎస్‌రావు నగర్ బ్రాంచ్ అక్షర గ్రామోత్సవ్ పేరుతో ఒక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల వేషధారణలో అలరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కులవృత్తులు, వారి రోజువారీ కార్యక్రమాలను తలపించేలా విద్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు బృందాలుగా విడిపోయి గ్రామీణ నేపథ్యాన్ని ప్రదర్శిస్తూ చేసిన కళాకండాలు, నృత్యాలు, గ్రామాల్లో ఉండే నివాస గృహాలు, అలనాటి చరిత్రను తలపించేలా చేసిన కార్యక్రమాలు మైమరపింపచేశాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రితిక మాట్లాడుతూ.. నేటితరం విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవన విధానం, వారి నేపథ్యం మీద అవగాహన ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న ప్రజల జీవన విధానం మూలాన నాటి గ్రామీణ చరిత్రను నేటి తరం తెలుసుకోవాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్జాతీయ పద్ధతిలో భోదన చేస్తూనే నేటి గ్రామీణ చరిత్రను, ప్రజల ఇతివృత్తాన్ని పాఠశాల విద్యార్థులకు బోధిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రితిక, వైస్ ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



నవతెలంగాణ-ఉప్పల్

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో ఉప్పల్ కంటేస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ ఆధ్వర్యంలో శ్రీరామ కాలనీ, లక్ష్మీనారాయణ కాలనీల నుంచి 200 మంది, మాజీ కార్పొరేటర్ సుగుణ దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సత్యనగర్ కాలనీ నుంచి 50 మంది మహిళలు, యువకులు, బీఆర్ఎస్ చేరారు.

ఉప్పల్‌లో ఎగిరేది గులాబీ జెండానే



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగరవేస్తామని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అన్నారు. శనివారం చిల్కానగర్ డివిజన్‌లోని సాయిరాం నగర్, కాలనీ ధర్మపురి కాలనీలో పార్టీ నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి, యువజన, మహిళ, మైనార్టీ నేతలు ఉన్నారు.

అనాధల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- నీలిమ ఆస్పత్రి సీఈవో నీలిమ



నవతెలంగాణ-ఘట్కేసర్

అనాధల ఆరోగ్యం పట్ల నీలిమ ఆస్పత్రి తగిన శ్రద్ధ వహిస్తుందని నీలిమ ఆస్పత్రి సీఈవో నీలిమ తెలిపారు. శనివారం నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో మా ఫౌండేషన్ 30 మంది అనాధ పిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నీలిమ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..నీలిమ ఆస్పత్రి చేస్తున్న సేవలు అమోఘమని తెలిపారు. అనాధల ఆరోగ్యంపై తగిన శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. ఘట్కేసర్ మున్సిపల్‌లో ఫ్రీ క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీతో పాటు ఆరోగ్య పరీక్షలకు 50 శాతం రాయితీ ఇస్తుందన్నారు. ప్రతినెలా 9తేదీన గర్భిణీలకు నీలిమ కార్డును అందజేసి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

మంత్రి మల్లారెడ్డిని ఓటర్ కరుణించేనా

- ఎన్నికల ప్రచారంలో భావోద్వేగ ప్రసంగం



నవతెలంగాణ-మేడ్చల్

బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లారెడ్డి సభలు, సమావేశాల్లో ఇతర ప్రభుత్వ ప్రయివేటు కార్యక్రమాల్లో పువ్వులు అమ్మిన, పాలు అమ్మిన, బోర్‌వేల్స్ నడిపిన, కాలేజీలు పెట్టిన, కష్టపడ్డ సక్సెస్ అయిన అంటూ హుషారైన మాటల వాగ్ధాటితో అందరినీ ఆకట్టుకునేవారు. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి మల్లారెడ్డి ఇటీవల గుడ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం వినూత్నంగా కొనసాగింది. తాను ఎప్పుడు పైసల కోసం రాజకీయల్లోకి రాలేదని, దేవుడు తనకు భూమి, డబ్బులు, కాలేజీలు, మంచి కుటుంబం ఇచ్చాడని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మంత్రి పదవి ఇచ్చాడని తెలిపారు. ఇప్పుడు తనకు 70ఏడ్లు ఉన్నాయని ప్రజలందరికీ సేవ చేసి భగవంతుడి బాకీ తీర్చుకుంటానంటూ భావోద్వేగ పూరితమైన ప్రసంగంతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.

'అభివృద్ధి ఆగొద్దంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి'



నవతెలంగాణ-శామీర్‌పేట

సంక్షేమం, అభివృద్ధి ఆగొద్దంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మేడ్చల్ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ నాగరాజు, ఎంసీపల్లి మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, విష్ణుగౌడ్, మండల రైతుబంధు కమిటీ అధ్యక్షురాలు శ్యామల, చిత్తయ్యగౌడ్, గోపాల్, నర్సింగ్ రావు, మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, మంద స్వామి, వెంకటస్వామి, ప్రభాకర్, మల్లేష్, సాయి శ్రీనివాస్‌చారి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఖరీదైన ఎన్నికగా మేడ్చల్ నియోజకవర్గం

- ప్రచారంలో పాల్గొనే వ్యక్తికి రూ. 300 నుంచి రూ. 500 వరకు డిమాండ్
- బూత్ ఇన్‌చార్జి నుంచి మున్సిపల్ ప్రజాప్రతినిధి వరకు డబ్బు తీసుకుంటున్న వైనం



నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో కన్నా మేడ్చల్ నియోజకవర్గం అత్యంత ఖరీదైన నియోజకవర్గంగా కనిస్తోంది. ఎన్నికల ప్రచారానికి వివిధ రాజకీయ పార్టీలు భారీగా జన సమీకరణ చేసి రోడ్డు షోలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నాయి. ఈ సభలకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని ఎమ్మెల్యే అభ్యర్థులు చెబుతున్నా రూ.300 నుంచి 500 వరకు డబ్బు చెల్లించనిదే ఎవరూ రావడంలేదని పలువురు చర్చించకుంటున్నారు. రాజకీయ పార్టీలు కింది స్థాయి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పక్క చూపులు చూడకుండా ప్రసన్నం చేసుకోడానికి లక్ష రూపాయల నుంచి 50వేలు ఇస్తూ మచ్చిక చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. గ్రామాలు, వార్డుల్లో పార్టీ ఆఫీసులు ప్రారంభించుకున్న బూత్ ఇన్‌చార్జిలకు సైతం ఒక్కో బూత్‌కు ఆఫీస్ ఖర్చు, టీలు, మద్యం ఖర్చుల కింద రూ. 50వేలు అందజేస్తున్నట్లు సమాచారం. కార్యకర్తలకు డబ్బు పంపిణీ చేయాల్సిన అవసరం లేదని, ఎన్నికలు సమయానికి ముఖ్య నాయకులు వచ్చి చూసుకుంటారని చెబుతున్నట్లు తెలుస్తోంది. మొదటి విడత కింద మాత్రమే డబ్బు పంపిణీ చేస్తున్నామని, డబ్బు రాని నాయకులు అధైర్య పడొద్దని రెండో విడతలో ఖచ్చితంగా వచ్చేటట్టు చూస్తామని హామీ ఇస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కిందిస్థాయి నాయకుల మధ్య విభేదాలు పక్కన పెట్టి మన నాయకుడు గెలుపు కోసం పని చేయాలని బుజ్జగిస్తున్నట్లు వినిపిస్తోంది. మేడ్చల్ నియోజకవర్గంలో జవహర్ నగర్, పీర్జాదిగూడ, బోడుప్పల్‌లను కలిపి 3మున్సిపల్ కార్పొరేషన్లు, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, నాగారం, దమ్మాయిగూడ, ఘట్కేసర్, పోచారంను కలుపుకొని 7మున్సిపాలిటీలు ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా బడా స్థాయి నేత నుంచి కిందిస్థాయి బూత్ ఇన్‌చార్జి వరకు పెద్ద మొత్తంలో కోట్ల రూపాయల డబ్బు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఎన్నికల అధికారులు స్పందించి ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నిరంతర పర్యవేక్షణ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చర్లపల్లి జైలులో జైలు అదాలత్

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి జైలులో శనివారం జైలు అదాలత్ నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన 9 కోర్ట్సకు సంబంధించిన ముగ్గురు న్యాయాధికారులు జైలు అదాలత్‌కు హాజరయ్యారు. వారి వారి కోర్టు పరిధిలో పెండింగ్ కేసులను పరిష్కరించారు. 33 మంది ముద్దాయిలకు సంబంధించిన 73 కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్, ఎల్బీనగర్, చేవెళ్ల, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, మేడ్చల్ కోర్టుల మేజిస్ట్రేట్స్ పాల్గొన్నారు. కార్యక్రమంలలో చర్లపల్లి జైలు పర్యవేక్షణ అధికారి సంతోష్ కుమార్‌రాయి, ఉప పర్యవేక్షణ అధికారులు కృష్ణమూర్తి, జైలర్స్ పరశురాం, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
ఆదివారం | నవంబర్ 05 2023 | www.navatelangana.com

మహమ్మద్ అజం అలీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- సంతోష్ నగర్

బీఆర్ఎస్ పార్టీ మలక్‌పేట్ నియోజకవర్గం ఇంచార్జి మహమ్మద్ అజం అలీ జన్మదిన వేడుకలను శనివారం నియోజకవర్గం అజంపురా డివిజన్‌లోని తన గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మలక్‌పేట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఆంగోత్ అనిత నాయక్, వైస్ చైర్మన్ భూమేష్ ఆధ్వర్యంలో అజంఅలీని శాలువాతో ఘనంగా సత్కరించారు. తర్వాత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఓజోన్ హాస్పిటల్‌లో ప్రత్యేక ప్యాకేజీ



నవతెలంగాణ- సిటీబ్యూరో

ఓజోన్ హాస్పిటల్ పదో వార్షికోత్సవం సందర్భంగా..మా హాస్పిటల్ నందు ప్రత్యేక ప్యాకేజీని అందిస్తున్నట్లు హాస్పిటల్ సీఓఓ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. ఇప్పు డున్న పరిస్థితులలో ప్రజలు తమ సంపా దనలో చాలా వరకు ఆరోగ్యానికే ఖర్చు చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక జీవ నంలో ప్రతి మనిషి ఉరుకుల పరుగుల జీవి తంలో తమ ఆరోగ్యంపై పూర్తిగా అశ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. మారిన జీవన విధానం వలన మానసిక ఒత్తిడి తెలియకుండానే అనేక రోగాల బారీన పడుతూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షిం చుకుంటానే జీవితాన్ని సాఫీగా గడపగలమని సూచించారు. మా హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతోనే సరికొత్త ప్యాకేజీని ప్రజలకు అందిస్తున్నామని వివరించారు. ఆరోగ్యాన్ని సామాజిక బాధ్య తగా తీసుకొని సేవలు అందించడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. మా హాస్పిటల్ నందు ఈ నెల 6 నుండి 30వ తేదీ వరకు 6820 రూపాయలు విలువగల టెస్టు లను కేవలం 999 రూపాయలకు మాత్రమే అందిస్తున్నట్టు తెలిపారు. మా హాస్పిటల్‌లో ప్రత్యేకమైన పరీక్షలు ఆర్ బీ ఎస్, కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్ , కంప్లీట్ బ్లడ్ పిక్చర్, హెచ్ బీ ఏ 1. సి , లివర్ ఫంక్షన్ టెస్ట్ బ్లడ్ యూరియా, శిరం యూరిక్ యాసిడ్, బ్లడ్ గ్రూప్ ఇన్ అండ్ ఆర్ చ్ టైపింగ్ ,ఈ సీ జీ , టుడి.ఈకో, లీఫైడ్ ప్రొఫైల్ టెస్ట్, చెస్ట్ ఎక్సరే, క్రొటీన్ సురం టెస్ట్, డైటినిన్ కన్సల్టేషన్, స్పెషలిస్ట్ కన్సల్టేషన్ వివిధ రకాల పరీక్షలు ప్రజలకు అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్లు , హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం బీఎస్పీ అభ్యర్థిగా కొత్త మనోహర్ రెడ్డి



నవతెలంగాణ - మీర్ పేట్/ బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొత్త మనోహర్ రెడ్డిని ఎంపిక చేశారు. కొత్త మనోహర్ రెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ పార్టీలో పనిచేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి, అప్పటి టీడీపీ అభ్యర్థి తీగల కృష్ణారెడ్డి చేతిలో ఓడిపోయారు. కొన్ని రోజుల కిందట బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి టికెట్లు అమ్ముకుంటున్నాడని కొత్త మనోహర్ రెడ్డిని ఆరోపించడంతో కాంగ్రెస్ నుంచి ఆయనను సస్పెండ్ చేశారు. ఎమ్మెల్యే టికెట్ ఆశించిన కొత్త మనోహర్ రెడ్డి శుక్రవారం బీఎస్పీలో చేశారు. బీఎస్పీ అధిష్టానం మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ మనోహర్ రెడ్డికి కేటాయించారు. ఈ సందర్భంగా కొత్త మనోహర్ రెడ్డి మహే శ్వరం నియోజకవర్గంలో బీఎస్పీ జెండాను ఎగరవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.





'మా ఇద్దరి మధ్య ఎలాంటి గొడవల్లేవ్

నవతెలంగాణ - ఎల్బీనగర్

తనపై జరిగిన దాడికి బీఆర్ఎస్ చైతన్య పురి యువజన నాయకుడు సొంటి చంద్రశేఖర్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని చిన్నా గౌడ్ శనివారం మీడియాతో తెలిపారు. తను కాంగ్రెస్‌లో చేరిన క్రమంలో అక్కడకు చంద్రశేఖర్ రెడ్డి రావడంతో అతనే దాడి చేయించారనుకొని ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. చంద్రశేఖర్ రెడ్డి తనపై దాడి చేసుంటే..ఇంటికి వచ్చి తనను పరామర్శించేవారు కాదని వెల్లడించారు. తనపై దాడి చేసిన వారిని గుర్తించి..త్వరగా చర్యలు తీసుకోవాలని చిన్నా గౌడ్ కోరారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని చెప్పారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నా గౌడ్ తనకు 15 సంవత్సరాలుగా తెలుసని అన్నారు. బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు వేర్వేరు నాయకత్వంలో పనిచేశాం అని గుర్తు చేశారు. కానీ మా మధ్య ఎలాంటి గొడవలు లేవన్నారు. దాడి చేసుకునేంత శత్రుత్వం అంతకన్నా లేదని పేర్కొన్నారు.

ఎంఐఎంను ఓడించే సత్తా కాంగ్రెస్ పార్టీదే

కాంగ్రెస్ మలక్ పేట్ అభ్యర్థి షేక్ అక్బర్



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎంఐఎంను ఓడించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని ఆ పార్టీ మలక్ పేట అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. శనివారం మూసారాంబాగ్ డివిజన్ లోని శాలివాహన నగర్, వడ్డెర బస్తీలలో పార్టీ సీనియర్ నాయకులు విజయసింహారెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15 ఏండ్లుగా స్థానిక ఎంఐఎం ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పక్కన బెట్టి, తన సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ వచ్చాడని ఆరోపించారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ తరపున మీ కోసం, మీలో ఒకడిగా వస్తున్న తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పోలం రవీందర్ యాదవ్, బద్దం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

నవతెలంగాణ-మీర్ పేట్

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి కోరారు. శనివారం జిల్లెలగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు చాలా ఉన్నాయన్నారు. అధికార పార్టీ బీఆర్ఎస్ పై ప్రజల్లో పూర్తి స్థాయిలో వ్యతిరేకత ఉందని అన్నారు. ఒక నెల రోజుల పాటు అందరం కలిసి పని చేస్తే అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి అమ్మాయికి ఉప్పల ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ - నాగోల్

తండ్రిని కోల్పోయిన ఓ నిరుపేద అమ్మాయి పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తోచిన సహాయం చేసి చేయూత నిచ్చింది. వనస్థలిపురానికి చెందిన నిరుపేద కుటుంబం, తండ్రి లేని అమ్మాయి భాగ్య వివాహం కోసం శనివారం ఉదయం హైదరాబాద్‌లోని ఉప్పల శ్రీనివాస గుప్త క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆయన సతీమణి ఉప్పల స్వప్న చేతుల మీదుగా మంగళ సూత్రం, మెట్టెలు, చీర, గాజులను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్లి కూతురు, మల్లేష్ రజక చైతన్య సంక్షేమ సంఘం, వెంకటేష్, కృష్ణ, శివ, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

'అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు'



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆర్కేపురం డివిజన్ మాజీ యూత్ వింగ్ అధ్యక్షుడు శ్యాంసుందర్ గుప్తా అన్నారు. ఆర్కేపురం డివిజన్ బీజేపీ పార్టీకి చెందిన బీజేవైఎం సెక్రటరీ చింటూ యాదవ్, బీజేవైఎం నాయకులు నరేష్, మల్లేష్‌లు శనివారం శ్యాంసుందర్ గుప్తా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శ్యాంసుందర్ గుప్తా మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో ఆర్కేపురం డివిజన్ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయని తెలిపారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్తామని చెప్పారు. బీజేపీ నుంచి 50 మంది యువకులు పార్టీలో చేరారని తెలిపారు.



మలక్ పేట్ నియోజకవర్గంలో బీజేపీ ప్రచారంలో భాగంగా బీజేపీ మలక్ పేట్ అభ్యర్థి సంరెడ్డి సురేందర్ రెడ్డిని శనివారం నందు, పవన్, రమేష్ స్థానిక నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. తమకు సహకరించిన మిత్రులకు, బీజేపీ సైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఎల్బీనగర్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్‌గా ప్రియ రంజన్ శ్రీవాస్తవ ఐఆర్ఎస్



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం ఎక్స్‌పెండిచర్ పరిశీలన అధికారిగా ప్రియ రంజన్ శ్రీవాస్తవ ఐఆర్ఎస్ ను నియమించారు. ఈ మేరకు శనివారం ఎక్స్‌పెండిచర్ అబ్జెర్వర్‌గా బాధ్యతలు స్వీకరిం చారు. 049- ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియ సందర్భంగా ఎఫ్ ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీమ్‌తో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎక్స్‌పెండిచర్ అబ్జెర్వర్ టీం సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్ అబ్జెర్వర్ శ్రీనివాస్, బి. ప్రసాద్ రావు, నోడల్ అధికారి, ఎమ్‌సిసి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ శాసనసభ 2023 ఎన్నికల నేపథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి శనివారం బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి నామినేషన్ వేశారు. జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో ఎలాంటి ఆర్భాటం లేకుండా వచ్చి నామినేషన్ వేశారు. తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి పంకజంకు అందజేశారు. 9న భారీ ర్యాలీతో వచ్చి మరో నామినేషన్ వేయనున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు.
నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'పిల్లల కోసం'



నవతెలంగాణ - హయత్ నగర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో శనివారం కళాశాల విద్య కమిషనర్ ఆదేశానుసారంగా ఎన్ఎస్ఎస్ 1,2,3 యూనిట్ల ఆధ్వర్యంలో వాలంటీర్లకు పిల్లల కోసం' అనే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జోత్స్నప్రభ అధ్యక్షత వహించగా ప్రత్యేక శిక్షకులుగా పాఠశాల విద్య అధికారులు అభిజిత్, రోమీల్లా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించేందుకు డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఇది మంచి అవకాశమన్నారు. తాము చదువుకుంటూనే సామాజిక సేవలో భాగంగా పాఠశాల విద్యార్థులను ఆంగ్ల భాషలో పట్టు సాధించేందుకు, ఆట పాటల ద్వారా విద్యను అభ్యసించేందుకు, వారికి నచ్చిన అంశాలలో విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చేందుకు ఈ జీవితానుభవంలోని అంశాలను జోడించి అనేక విషయాలను సవివరంగా తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన కళాశాల విద్య కమిషనర్, కోఆర్డినేటర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చింతల రాకేష్ భవాని, డాక్టర్ జహీదా బేగం, డాక్టర్ ఉపేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

- ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ
- మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే





నవతెలంగాణ - సంతోష్ నగర్

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం హైదరాబాద్ జిల్లా మలక్‌పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ) 2023లో ఘనంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ పి. లక్ష్మీనారాయణ, మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.పి. శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హనుమంతరావుతో కలిసి విద్యార్థులకు డిగ్రీ పటాలను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవ సమాజం, దేశ పురోగతి, ఉజ్వల భవిష్యత్, అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలని సూచించారు. నేటి సమాజాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమన్నారు. నేటి సమాజంలో ప్రతిభ నైపుణ్యం, ఆత్మస్థైర్యాన్ని పెంపుదించు కోవాలన్నారు.

అనంతరం చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు వినూత్నంగా ఉండాలన్నారు. విభజన నిజ జీవిత పరిస్థితులను నిర్వహించడానికి స్మార్ట్ పరిష్కారాలను రూపొందించాలని, సృజనాత్మకంగా చర్యలను అనుసరించాలని సూచించారు. 2022-23లో యూనివర్సిటీ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ప్రిన్సిపాల్ హనుమంతరావు కళాశాల అకాడమిక్ కార్యకర్తలపై నివేదికను సమర్పిస్తూ.. విద్యార్థులు సాధించిన విజయాలను ఎం ఈ ఎస్ కార్యదర్శి ఎం. కృష్ణ కుమార్, కోశాధికారి జె. సుధాకర్ తదితరులు సంఘం సభ్యులు కొనియాడారు. ఈవెంట్ చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్. రమేష్ బాబు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శేఖరం, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. వెంకటాచారి, అసోసియేట్ ప్రొఫెసర్, అన్ని విభాగాల అధిపతులు, కళాశాల సిబ్బంది, విద్యార్థుల తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి..

- వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

ప్రజలు ఎవరికి భయపడకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని వనస్థలిపురం ఏసిపి భీమ్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో లెనిన్ నగర్ లో ఫ్లాగ్ మార్చ్(పోలీస్ కవాతు) నిర్వహించారు. ఏసీపీ బీంరెడ్డి మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిఒక్కరు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశం మనలను పరిపాలించే వ్యక్తులను ఓటు ద్వారా తామే ఎన్నికునే సదుపాయం ఉందని తెలిపారు. ఎవరు ఎలాంటి ప్రలోభాలు, భయాలు పెట్టిన నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఇన్‌స్పెక్టర్ కిరణ్, మన్మోహన్, ఎస్ఐలు, కానిస్టేబుల్స్, పారా మిలిటరీ బలగాలు, స్పెషల్ ఫోర్స్ సిబ్బందితో పోలీస్ కవాతులో పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడుతున్న వ్యక్తిపై రౌడీ షీట్ నమోదు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పలు నేరాలకు పాల్పడుతున్న వ్యక్తి పై అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ లు రౌడీ షీట్ నమో దు చేశారు. అందుకు సంబంధించి సీఐ మన్మో హన్ వివరాలు వెల్లడించారు. అబ్దుల్లాపూర్ మెట్ గ్రామానికి చెందిన వాడేపు కార్తీక్ (23) అనేక నేరాలకు పాల్పడుతున్నాడు. 2018 లో ఓ వ్యక్తిని కొట్టి గాయపరిచాడు. 2021లో మరో వ్యక్తిని అడ్డగించి బలంగా దాడి చేశాడు. 2022లో రాబరీ , ఓ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి వస్తువులను ధ్వంసం చేశాడు. 2023 లో ఓ యువతిని ప్రేమ పేరుతో వెంటపడి బెదిరించాడు, అలాగే అదే సంవత్సరంలో కొంత మందితో కలిసి ఓ వ్యక్తిని అడ్డగించి గాయపరిచి కారును ధ్వంసం చేశాడు. ఇలా పలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడటంతో అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ లో పలు కేసులు నమోద య్యాయి. కొన్ని కేసుల్లో అతను జైలుకు కూడా వెళ్లి రావడం జరిగింది. తిరిగి ఇతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాక, తిరిగి నేరాలు పాల్పడు తుండడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి అనుమతితో అతనిపై రౌడీషీట్ ఓపెన్ చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

మహిళలు, మైనర్ అమ్మాయిలపై వెంటపడి వేధించినా, గంజాయి, డ్రగ్స్ ,ఇతర మత్తు పదార్థాలను విక్రయించినా, అసాంఘిక కార్యపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుం టామని సీఐ మన్మోహన్ హెచ్చరించారు. వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేసి రౌడీ షీట్ ఓపెన్ చేస్తామన్నారు. ఎటువంటి భూ డాక్యుమెంట్స్ లేకున్నా అక్రమంగా భూమిలోకి, ప్లాట్స్ లోకి ప్రవేశించి అక్రమాలకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని వివరించారు. రిపీటెడ్‌గా నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగు తుందని హెచ్చరించారు.ప్రజలందరూ శాంతి భద్రతలకు విగాతం కలగకుండా నేరరహిత సమాజం కోసం సహకరించాలని కోరారు.

శివ పార్వతుల విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మధు యాష్కీ గౌడ్

నవ తెలంగాణ -నాగోల్



నాగోల్ డివిజన్ బండ్లగూడలోని ఫతూల్లగూడ సర్వే నెంబర్ 58లో శనివారం శివపార్వతుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు మందారపు కృష్ణ, నవీన్ కుమార్, మారబోయిన కృష్ణ యాదవ్, విష్ణు చారి, ప్రశాంత్ తదితరులు నిర్వహించగా, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

IN THE HONOURABLE COURT OF THE 1st ADDITIONAL DISTRICT JUDGE SRIKAKULAM.
IA 28/2022 in IA 26/2022 in OS 27/1957

Between: **Kalaga Dibbayyya,** --Petitioner
And:
Kalaga Bandari (died) & others --Respondents

To,
R-28. Pendyala Srilakshmi, W/o Haranadha babu, Hindu, aged 57 years, Household duties, R/o plot No.302, Sri niliya towers, somajiguda, Hyderabad-82 Town & District, Telangana State.

పిటిషనరు పై కోర్టు లో పై నెంబరు ఫైనల్ డిక్రీ మరియు నాట్ టు ఎలివేషన్ పిటీషన్స్ దాఖలు చేయగా సదరు పిటిషనులో మీరు 28వ రెస్పాండెంట్స్ అయినందున కోర్ట్ వారు మీ యొక్క హాజరు నిమిత్తం **తే. 08-11-2023 దీకు** శ్రీ కోర్టు వారు పై నెంబరు కేసును వాయిదా వేసినారు కావున పై తేది నాడు **ఉదయం 10-30 గం॥ కు** పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయం గాని వకీలు ద్వార గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలియపరుచుకొనవలెను లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించడమగునని ఇందుములంగా తెలియపరచడమైనది.

బరాటం నాగేశ్వరరావు
న్యాయవాది, శ్రీకాకుళం,సెల్: **9391380645.**

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : R.R.DISTRICT AT : HAYATHNAGAR O.S.NO. 814 OF 2023

Between:-
S.Prameela & others ..... Plaintiffs
AND
Tahsildar Hayathnagar Mandal & another ..... Defendants
To,
All Concerned ... Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against the Defendants herein to declare them as the legal heirs of deceased Syampuri Mohan Reddy S/o.Late Chandra Reddy and Consequently to declare them as the absolute-owners and possessors of half of the suit schedule property being the legal heirs of deceased Syampuri Mohan Reddy s/o Late Chandra Reddy. The above suit is posted to 21-11-2023. You are hereby summoned to appear before the Hon'ble Court on **21-11-2023,** at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF PROPERTY

All that piece and Parcel of Half of undivided share in House bearing No.5-2-175/5, constructed on Plot No.4 Northern Part, admeasuring 102 sq. yards or equivalent to 85.28 sq. meters, in Sy.Nos. 191 and 196 Part, situated at Gandhi Nagar of Sahebnagar Kalan village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, Telangana State and bounded by:
NORTH : Plot No.6
SOUTH : Plot No.4 Southern Part
EAST : 25' wide Road
WEST : Plot No.5

(BY ORDER OF THE COURT)
M/S.HEMANTH PRAVEEN KUMAR ADVOCATE & ASSOCIATES
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL MM AT: HAYATHNAGAR. O.S. No. 815 of 2023

Between:
KAMISHETTY VENKAT RAJU and others ... Plaintiffs
And
1 MANCHIKANTI KARUNAKAR
2 All Concerned ... Defendants

NOTICE

To,
All Concerned ...Defendant No.2

Please take notice that the above named plaintiffs filed a suit for declare the plaintiffs are the absolute owner and possessor of the Open Land bearing Plot No: 57, admeasuring 200 Sq.Yards, out of Survey Nos. 93 & 94, situated at BAGH HAYATHNAGAR Village, HAYATHNAGAR MANDAL, Ranga Reddy District and bounded by: **North**: Plot No 57/A, **South**: 50 Feet Wide Road, **East**: 25 Feet Wde Road, **West**: 25 Feet Wide Road and to declare the plaintiffs are the legal heir of Late KAMISHETTY BHARATHAMMA W/o LATE KAMISHETTY SATYANARAYANA.

If any persons are having objection or right, title, interest and claim whatsoever in and over the aforementioned property and the legal heir of Late KAMISHETTY BHARATHAMMA W/o LATE KAMISHETTY SATYANARAYANA they may appear before the Hon'ble Court on Dt: **22/11/2023** at 10:30 A.M., if you fails to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence as per Law.

//BY ORDER OF THE HON'BLE COURT//

Sd/-
M/s. CH.SURESH, K.RAMA MURTHY Advocates,
Plot No.149, H.No.4-13-86/11, Huda Sai Nagar Colony, Vanasthalipuram, Hyderabad-70.
Cell:9848597228.
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE HAYATHNAGAR AT : HAYATHNAGAR O.S.NO.244 OF 2020

Between:
E.Anjaneyulu, S/o.Muthyalu, Aged 63years,Occ: Employee. R/o.H.No. 16-2-770/4,Shankeshwar Bazar, Hyderabad .....Plaintiff
AND
Yenugu Srinivas Reddy, S/o.Y.Ram Reddy, Aged about 41 years, Occ: Business, R/o.H.No.23-35/A, Krishnaveni Nagar, Dilsukhnagar, Hyderabad .....Defendant
To,
Yenugu Srinivas Reddy,S/o.Y.Ram Reddy, Aged about 41 years, Occ: Business, R/o.H.No.23-35/A, Krishnaveni Nagar, Dilshukhnagar, Hyderabad .....Defendant

Whereas the above Plaintiff filed the suit for injunction of not to interfere in the plot bearing No. Plot No.50, Admeasuring 111 Sq. Yards in Sy.No.286 to 292 and 294, situated at Thurkayamzal village under Ragannaguda Grampanchayat, Hayathnagar Mandal, R.R.District against to you, vide O.S.No. 244/2020, on the file of ADDL. JUNIOR CIVIL JUDGE, HAYATHNAGAR, R.R.DISTRICT. AT: HAYATHNAGAR.., in which you are arrayed as defendant, but you could not received the notice therefore the Hon'ble court was pleased to direct me to give notice through paper publication, in which you are arrayed as defendant , therefore please take this notice that, the above suit is posted for your appearance on **12.12.2023** and cause your appearance either personally or through a dully instucted counsel on the above said date at 10:30 A.M. before the above mentioned court, otherwise the court will be decided the suit exparte

SUIT SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of land bearing plot No.50, admeasuring 111 Sq.Yards in Sy.No.286 to 292 and 294, situated at Thurkayamzal village, under Ragannaguda GramPanchayat, Hayathnagar, Mandal, R.R.District and bounded by:**North:**Plot of Thota Venkatesh (part of Plot No.50), **South:**Plot No.51, **East:** Plot No.57, **West:** 30'wide road

(BY ORDER OF THE HON'BLE COURT)
K.MALLIKARJUNA ADVOCATE
Flat No.502, 5th floor, sai Bhavana Heights, Beside GST office, Block No.4, Arunoodaya Nagar, Nagole, Hyderabad-68, Cell: 9849240242

రోగుల సంరక్షణకు నిమ్స్ కట్టుబడి ఉంది

- డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప
- రెండు రోజుల ప్రత్యేక కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్‌లో రోగుల సంరక్షణ, శిక్షణ, ఓడీ రెసిడెంట్లకు ఉత్తమమైన వాటిని అందించడానికి నిమ్స్ పరిపాలనా విభాగం కట్టుబడి ఉందని డైరెక్టర్ నగరి బీరప్ప తెలిపారు. హాస్పిటల్‌లో "నోవాయిస్-నిమ్స్ ఓరియంటేషన్ అండ్ విరల్ ఇండక్షన్ కోర్సు పై రెండు రోజుల ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ బీరప్ప ప్రారంభించి మాట్లాడారు. నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లోని అనస్థీషియాలజీ విభాగంలో అధునాతన అనస్థీషియా వర్క్ స్టేషన్లు, కార్డియాక్ అవుట్‌పుట్ మానిటరింగ్, న్యూరోమా నిటరింగ్, రోటెమ్ ఫర్ కోగ్యులేషన్, మానిటరింగ్ వంటి పరికరాలు, సాంకేతికతలలో సాధించిన పురోగతిని వివరించారు. ఇటీవలి అడ్వాన్స్‌డ్‌పై శిక్షణ ఇచ్చేందుకు ఇతర వైద్య కళాశాలల రెసిడెంట్లకు కొన్ని నెలలపాటు డిప్యూటేషన్‌పై రావడాన్ని ఆయన స్వాగతించారు. క్రిటికల్ కేర్ మెడిసిన్‌లో డీఎం, న్యూరో అనస్థీషియాలో డీఎం, కార్డియాక్ అనస్థీషియాలో ఫెలోషిప్, ఆంకో అనస్థీషియా, రీజనల్ అనస్థీషియా, పెయిన్ మెడిసిన్ వంటి వివిధ సబ్ స్పెషలైజేషన్లపై ఫెలోషిప్స్, డీఎం కోర్సులను నిమ్స్ త్వరలో ప్రారంభించనున్నట్టు తెలిపారు. డీన్ ప్రొఫెసర్ లిజా రాజశేఖర్ మాట్లాడుతూ నివాసితులు శ్రేష్ఠత కోసం కృషి చేయాలన్నారు. ప్రశ్నలు అడగడానికి లేదా మార్గదర్శకత్వం కోసం భయపడవద్దని కోరారు. రెండు రోజుల కార్యక్రమం అనస్థీషియా రంగంలో నిపుణులైన ప్రొఫెసర్ల ఉపన్యాసాలు, భవిష్యత్ అభ్యాసాన్ని నిర్వచించే అవసరమైన నైపుణ్యాలను పొందడం కోసం మన్నెక్విన్స్ శిక్షణను కలిగి ఉందని తెలిపారు. ప్రొఫెసర్ పద్మజ మాట్లాడుతూ అనస్థీషియా అంటే మందులు ఇవ్వడం, ముఖ్యమైన సంకేతాలను పర్యవేక్షించడం మాత్రమే కాదని, ఇది వారి శస్త్రచికిత్స ప్రయాణంలో రోగి శ్రేయస్సుకు సంరక్షకునిగా ఉంటుందన్నారు. భయపడే లేదా బాధపడే వారికి వారి సౌలభ్యం, భద్రత, ఉపశమనాన్ని అందించడం. విజయవంతమైన ఫలితం అన్నారు. అనస్థీషియా రంగంలో రాణించాలంటే క్రమశిక్షణ, అంకితభావం, శ్రద్ధ అవసరమని తెలిపారు. అనస్థీషియా స్కోప్ ఆఫ్ అనస్థీషియా గురించి మాట్లాడుతూ అనస్థీషియా మాజీ హెచ్ఓడీ ప్రొఫెసర్ గోపీనాథ్ మాట్లాడుతూ అనస్థీషియా వృత్తి గొప్ప, విస్మయం కలిగించే పిలుపు అన్నారు. నిరంతర అభ్యాసాన్ని స్వీకరించడం, తాజా పరిశోధనలు, ఆవిష్కరణలను కొనసాగించడం, శ్రేష్ఠత కోసం కృషి చేయడం ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు. అనస్థీషియా పరిధి విస్తృతమైనది అని, ఉప విభాగాల్లో క్రిటికల్ కేర్ మెడిసిన్, కార్డియోథొరాసిక్ అనస్థీషియా, న్యూరో అనెస్థీషియా, పసూతి అనస్థీషియా, పీడియాట్రిక్ అనస్థీషియా, ప్రాంతీయ అనస్థీషియా, పెయిన్ మెడిసిన్, ట్రాన్స్‌ప్లాంట్ అనస్థీషియా, ట్రామా అనస్థీషియా వంటివి ఉంటాయని తెలిపారు. అనస్థీషియా రంగం అభివృద్ది చెందుతూనే ఉందన్నారు. కొనసాగుతున్న పరిశోధనలు, సాంకేతిక పురోగమనాలు భవిష్యత్‌లో కొత్త సబ్ స్పెషాలిటీ రంగాలను తెరవగలవని వివరించారు. ఈ ఓరియంటేషన్, వైటల్ ఇండక్షన్ కోర్సును నిపుణులతో నిర్వహించారు. దీనికి అన్ని వైద్య కళాశాలల నుంచి అనస్థీషియాను తమ స్పెషాలిటీగా ఎంచుకున్న పోస్టు గ్రాడ్యుయేట్స్, రెసిడెంట్స్, తెలంగాణ నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పద్మజ, ప్రొఫెసర్ నిర్మల, ప్రొఫెసర్ నర్మద, డాక్టర్ శివాని, డాక్టర్ అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.



కళారంగంలో ఉన్నత స్థానానికి చేరేందుకు సాధన అవసరం

నవతెలంగాణ-కల్చరల్

కళా రంగం లో ఉన్నత స్థానానికి చేరేందుకు నిరంతర సాధన అవసరమని బీసీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ వకుళభరణం కృష్ణమోహన రావు అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళా నిలయం నిర్వహణలో విఖ్యాత నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మస్కట్ లో స్థిరపడిన వేణుగోపాల్, పద్మావతి దంపతులకు అక్కినేని అన్నపూర్ణ ఆదర్శ దంపతుల పురస్కారం తో పాటు నట సామ్రాట్ నవ రత్నాలు పేరిట రచయితలు డాక్టర్ కె.వీ. కృష్ణకుమారి, డాక్టర్ చల్లా సుబ్రహ్మణ్యం నాదు అక్కినేని తో నటించిన నటీమణులు ఝాన్సీ, ప్రసన్న రాణి, రాణి రుద్రమ దేవి లకు ముఖ్య అతిథిగా డాక్టర్ కృష్ణ మోహన్ రావు బహూకరించి మాట్లాడారు. ప్రపంచ చలన చిత్ర సీమలోనే అక్కినేని కి ప్రత్యేక స్థానం ఉందని ఆయన పేరిట పురస్కారాలు అందుకున్న వారు గొప్ప స్థాయి కి చేరుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అధ్యక్షత వహించిన సభలో సమాజ సేవకుడు చింతల శ్రీనివాస్,నిర్మాత బద్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురికి నంది పురస్కారాలు అందజేశారు. నరేంద్ర గౌడ్ సంస్థ అధ్యక్షురాలు పుష్పకు రికార్డ్ ను అందజేశారు కార్యదర్శి సురేందర్ స్వాగతం పలికారు



అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు చేస్తాం

- యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం శనివారం ఆర్కేపురం డివిజన్‌లోని టెలిఫోన్ కాలనీ, మార్గదర్శి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అధికా రంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సోనియా గాంధీ మాట ఇచ్చిందంటే నిలబెట్టుకుంటుందని చెప్పారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు తెలంగాణలో పార్టీని గెలిపించి..బహుమతిగా ఇద్దామని అన్నారు. ఈ ప్రచారంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పున్నా గణేష్ నేత, శ్రీకాంత్ రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



హాయత్ నగర్ లోని బంజారా కాలనీ,ఆటో నగర్,పెద్ద అంబర్ పేట,పసుమాముల,తొరూర్ ప్రాంతాల్లో అనుమతి లేని బెల్ట్ దుకాణాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 45 బాటిల్స్(8.5)లీటర్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ రూ. 8910 ఉంటుందన్నారు. వెంటనే వారిని హాయత్ నగర్ తహసీల్దార్ సునీత వద్ద బైండోవర్ చేశామన్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎక్కడ పడితే అక్కడ బెల్ట్ షాప్ లు ఉంటే అట్టి నిర్వహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా మద్యం అమ్మకాలు చేస్తే సహించేది లేదన్నారు.

నవతెలంగాణ-హాయత్ నగర్



కాలనీవాసులు కలిసిమెలిసి అభివృద్ధి చేసుకోవాలి

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుర్కయంజాల్

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలి టీలోని ఆదిత్య నగర్ కాలనీ ఫేజ్-2 లో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆయనకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులు కలిసిమెలిసి కాలనీల అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీవాసులు మంచిరెడ్డి ని శాలువతో ఘనంగా సన్మానించారు.ఆయన వెంట డీసీసీబీ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ రావాలి

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికా రంలోకి రావాలని విద్యా శాఖ మంత్రి, బీఆర్ఎస్ మహేశ్వర నియోజకవర్గం అభ్యర్థి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియో జకవర్గ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం ఆర్కేపురంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన న్యాయ వాదులకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఎక్క డా లేనివిధంగా న్యాయవాదుల సంక్షేమానికి రూ .100 కోట్లు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కుతుందన్నారు. అనంతరం పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ నాడు న్యాయ మైన తెలంగాణ డిమాండ్ కు మద్దతు ఇచ్చాం... నేడు స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు న్యాయం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటాం అని అన్నారు.

మహేశ్వరంలో ప్రజలు మెచ్చిన పాలన చేస్తూ అందరి మన్ననలు పొందుతూ పాలన చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి కే మా మద్దతు అంటూ లాయర్లు ప్రకటించారు.

రూ. 1000 కోట్లు న్యాయ శాఖకు కేటాయించి, 33 జిల్లాలకు జిల్లా కోర్టులు ఏర్పాటు చేసి,క ోర్టుల నిర్మాణానికి స్థలాలు కేటాయించిన మన ప్రభుత్వానికి అండగా ఉంటాం.. సబిత ఇంద్రా రెడ్డిని గెలిపించు కుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్ ,ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు నరసింహ్మ , నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ ,కృష్ణరెడ్డి , నెటంటూరి రవీందర్ రెడ్డి , మురళీధర్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు నాగేష్ ,మాజీ మార్కెట్ చైర్మన్ రాంనరసింహ్మా గౌడ్ ,గొడుగు శ్రీనివాస్ ,న్యాయవాద ప్రతినిధులు రాజిరెడ్డి, రాజేశ్వర్ రావు ,మంత్రి రవీందర్ రావు ,శ్రీనివాస్ ,జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపాలి

నవతెలంగాణ-బడంగ్‌పేట్



.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు సాగనంపాలని కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సిహ్మా రెడ్డి అన్నారు.బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్ గ్రామంలోని వై ఎ ఆర్ గార్డెన్ రాష్ట్ర నాయకులు ఎల్మేటి అమరేందర్ రెడ్డి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది.చల్లా నర్సిహ్మా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ప్రజలు విసుగు చెందినట్లు తెలిపారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావటం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. సీనియర్ నాయకులు దేవ భాస్కర్ రెడ్డి,ఏనుగు జంగారెడ్డి,మాజీ జెడ్పీటీసీ బంగారు సత్యనారాయణ,జిల్లా నాయకులు మల్లారెడ్డి, జగన్,మాజీ ఎం.పి. టి.సి.జంగయ్య,సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- సంతోష్‌నగర్

తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు వింజామూరి రాఘవచారి, అతని బృందం శనివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వింజామూరి రాఘవచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లేదన్నారు. కాంగ్రెస్‌లో ఎవరికి వారే అధికారం కోసం ప్రాకులాడుతున్నారని చెప్పారు. ఎల్బీనగర్ నియోజకవర్గంపై అవగాహన లేని వ్యక్తిని అభ్యర్థిగా నిలబెట్టిందని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ దినదినాభివృద్ధి చెందుతుందని కొనియాడారు. దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గానికి చేసిన సంక్షేమం, అభివృద్ధే తనను మరోసారి గెలిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కవిత, చెన్నూ భాస్కర్, లలిత, రజిత, వెంకట చారి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు ప్రచారాలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడా శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్‌లను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ప్రలోభాలకు గురి చేస్తూ వారిపై తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేకు దృష్టికి రావడంతో విషయం తెలుసుకున్న మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద శనివారం నాయకులతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా నిచ్చారు ఇలాంటి తప్పుడు కథనాలకు, ఆందోళన గురికావాల్సిన అవసరం లేదని, ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో ప్రజలకు చేసేదేమీ లేక మన నాయకుల పైన విష ప్రచారాలు చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మన నాయకుల పైన కార్యకర్తల పైన ఉందని తెలిపారు.

'బీఆర్ఎస్'కు హ్యాట్రిక్ విజయం అందించాలి..



● **కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం శనివారం భరత్ నగర్ కాలనీ, హెచ్.ఐ.జీ, న్యూ హెచ్. ఐ.జీ.ఎమ్, ఐ.జీ, ఓల్డ్ హెచ్.ఐ.జీలో ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ సతీష్ గౌడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి రానున్న ఎన్నికలలో మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం బస్తీలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానికులకు ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం తపించే బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో మరో సారి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, తిరుపతి, ఫతేనగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, డేవిడ్, లాల్ బాబు, సురేష్ నాయుడు, సాంబ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో అభివృద్ధికే పట్టం కట్టాలి



● **కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బీఆర్ఎస్ హయంలో కూకట్‌పల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి జరిగిందని, రానున్న ఎన్నికల్లో అభివృద్ధికే పట్టం కట్టాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలిపే లక్ష్యంగా శనివారం డివిజన్ పరిధిలోని 6వ ఫేస్ లోని ప్రతి ఇంటికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన వెళ్లి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కేపిహెచ్‌బీ డివిజన్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. పార్కులు, ఇండోర్ స్టేడియంలు, తాగునీటి వసతి, 24 గంటలు విద్యుత్ సహా శాంతిభద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. ఎన్నికల్లో కేపీహెచ్‌బీ డివిజన్ నుండి అత్యధిక మెజారిటీ ఎమ్మెల్యే కృష్ణారావుకి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, సాయిబాబా చౌదరి, నారాయణ రాజు, మాజీ కౌన్సిలర్ ధనలక్ష్మి, రాజేష్, సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.



కూకట్‌పల్లి గ్రామంలోని యాదవ బస్తీ, కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని, శాంతి నగర్ కాలనీలలో ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం కూకట్‌పల్లి పరిధిలో జరిగిన అభివృద్ధి పనులు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో కూకట్‌పల్లి కృష్ణారావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు సైతం మా ఊరుని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు కారు గుర్తు కే ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసుదేవరావు, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ , ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ , కూకట్ పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

నియోజకవర్గాన్ని మోడల్‌గా తయారు చేస్తా : మర్రి



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ న్యూ వెంకటేశ్వర నగర్ జ్యోతి నగర్ గోపాల్ నగర్ న్యూ మిర్యాలగూడ తదితర ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పేద ఆడింటి బిడ్డ పెళ్లికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వృద్ధులకు రూ.2000 నుంచి రూ.5000 పెన్షన్ వికలాంగులకు రూ.3,000 నుంచి రూ.6000 పెన్షన్ మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకం కింద రూ.3000 తదితర పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జ్ జితేందర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ ఇన్‌చార్జ్ నరసింహ యాదవ్ నాయకులు మేకల రాము యాదవ్, సిద్ధిరాములు, పి.వి సత్యనారాయణ, గొల్లపల్లి కృష్ణ గౌడ్, నగేష్ గౌడ్, మహిళా నాయకురాలు అనిత , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రత్న ఎంక్లేవ్ వాసులతో కూన శ్రీశైలం సమావేశం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ సుచిత్ర పరిధిలోని, రత్న ఎంక్లేవ్ అపార్ట్ మెంట్ వాసులతో శనివారం కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతిచ్చి తనను గెలిపించాలని కోరారు. దానికి కాలనీవాసులు సానుకూలంగా స్పందించి ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకే తమ మద్దతు అని తెలిపారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడం తోపాటు, సుచిత్ర, కొంపల్లి రద్దీ గల ప్రాంతాల్లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేస్తామని అన్నారు. బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ , నరసింహారెడ్డి గారు, సంపత్ రెడ్డి గారు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట: బీఆర్ఎస్ అంటే భరోసా లేని పార్టీ అని గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తున్న ఆ పార్టీకి రానున్న ఎన్నికల్లో ప్రజలే భూస్థాపితం చేస్తారని మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ విమర్శించారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, రింగ్ బస్తీలో బీజేపీ నాయకులు నిఖిల్ సింగ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 400 మంది కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి ఆయన కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పదేళ్లలో కుత్బుల్లాపూర్ ప్రాంతంలో అవినీతి, అరాచకాలు, భూకబ్జాలు పెరిగిపోయాయని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు ప్రజా సంక్షేమాన్ని మరిచి ప్రజలనే సంక్షోభంలోకి నెడుతున్న పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెకె. శేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు కల్లూరి పున్నారెడ్డి, నాయకులు హనుమాన్ కచవా, సురేష్ రెడ్డి, అరకల సుధా, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు 125 డివిజన్ బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీధర్ వర్మ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కె ఎమ్ ప్రతాప్, కె.పి విశాల్, మల్కాజిగిరి ఎంపీ టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ కోసం తనవంతు కృషి చేసి కొలన్ హన్మంత్ రెడ్డిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారీ మెజారిటితో గెలిపిస్తానని అదే విధంగా తెలంగాణలో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని తెలిపారు. 126 డివిజన్ మఖ్దూం నగర్, జగదిగిరిగుట్ట మైనార్టీ నాయకులు గోరేభాయ్ ఆధ్వర్యంలో రియాజ్ భాయ్, అహ్మద్ భాయ్, నాయబ్ భాయ్, ఇర్ఫాన్, బబ్లూ, రవూఫ్‌లతోపాటు 300 మంది మహిళలు 200 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

14

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com

కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించండి



- మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఈ నెల జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి, మాధవరం కృష్ణారావుని, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి డివిజన్ పరిధిలోని మూసాపేట్, మారుతి నగర్, బబ్బుగూడలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాధవరం కృష్ణారావు కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిల్లా గోపాల్, నాగుల సత్యం, నపారి చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం



- కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని రోజురోజుకు పార్టీకి ప్రజాదరణ పెరుగుతుందని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం రంగా రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని దావూద్ బస్తీ, జీశాన్ బస్తీలలో గడప గడపకు మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కే పి. వివేకానంద్‌ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జ్ ఏజేష్ నాయర్, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేదలకు పథకాలను అందించడంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, మాజీ వార్డు మెంబర్లు, మహిళ నాయకురాళ్లు, బీఆర్ఎస్ పార్టీ కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా : మర్రి



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఒక్క అవకాశం ఇవ్వండి నియోజకవర్గమును అభివృద్ధి చేసి చూపెడుతానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజక వర్గం 140 డివిజన్ పరిధిలోని కనకరాజు తోట వద్ద బ్రహ్మణ సేవ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ సమాజంలో వేదము, స్మార్తము, ఆగమము, జ్యోతిష్య సంస్కృతులలో విషయ పరిజ్ఞానులు మీరు సమాజంలో బ్రాహ్మణులకు ఒక ఉత్కృష్టమైనా స్థానం ఉందన్నారు. BRS Party ఆధ్వర్యంలో తెలంగాణలో బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ దక్కుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వార సంక్షేమ పథకాలను అమలు చేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పేద బ్రాహ్మణులను ఆదుకొనే ఉద్దేశంతో ప్రభుత్వం బ్రాహ్మణ వర్గానికి కూడా విదేశీ విద్యా పథకాన్ని 2017నుంచి అమలుచేస్తున్నది. దూప దీప నైవేద్య పథకం వంటి పతకాలను అమలు చేసిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మీ మద్దతును తెలుపుతూ నన్ను ఈ ఘన సత్కారం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు Ch.సుధాకర్, సత్యనారాయణ, శ్రీమతి సూర్య కుమారి, శ్రీమతి నాగకుమారి, శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

పాపిరెడ్డి నగర్‌లో జగదీష్ గౌడ్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా, శనివారం కూకట్‌పల్లి డివిజన్ పాపి రెడ్డి నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి నగర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అధిక సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేశారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాల్ని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 వ తేదీన జరగబోయే ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ఉపయోగించుకుని హస్తం గుర్తుకు తమ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అకోడే కిషన్ రావు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

జీవీఆర్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న కమలం, కాంగ్రెస్ పార్టీలు



- మద్దతు దారులతో చర్చించి నిర్ణయిస్తామని తెలిపిన జీవీఆర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్)ను భారతీయ జనతాపార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీశ్ రెడ్డి కలిశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కూకట్‌పల్లిలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బీఆర్ఎస్ పార్టీలో జీవీఆర్ అసంతృప్తిగా వున్న విషయం తెలుసుకున్న, కాంగ్రెస్ పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి శుక్రవారం గొట్టుముక్కల వెంకటేశ్వర రావుని కలిసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. తాజాగా శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పన్నాలా హరీశ్ రెడ్డి సైతం పార్టీ కార్యాలయంలో జీవీఆర్‌ని కలిసి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు(జీవీఆర్) తన మద్దతు దారులతో చర్చించి, తుది నిర్ణయం త్వరలో ప్రకటిస్తానని తెలియజేశారు.

ఆకట్టుకున్న అలంకార సౌత్ ఇండియన్ బిగ్గెస్ట్ మేకప్ కాంపిటీషన్





నవతెలంగాణ-ముషీరాబాద్

అలంకార సౌత్ ఇండియన్ బిగ్గెస్ట్ మేకప్ కాంపిటీషన్ 2023 ప్రత్యేకంగా ఆకట్టుకుంది శనివారం బాగ్ లింగం పల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రేడియంట్ అకాడమీ అండ్ ఫెమి 9 అనుమకొండ లక్ష్మీ, రాజేష్ ఆధ్వర్యంలో మేకప్, మోడలింగ్ కాంపిటీషన్ ప్రోగ్రాం జరిగింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 100 మంది మేకప్ ఆర్టిస్ట్ లు మోడల్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మోడల్స్ వివిధ రకాల మతాలకు చెందిన పెండ్లి కూతురు వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సోషల్ వర్కర్ శిల్పారావు ధరణి, రాజకీయ నాయకురాలు గీతారెడ్డి, డా.నర్మదా రెడ్డి, కుంచే ఫ్యాషన్ డిజైనర్ కరుణ రఘు, ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ వంశీ, టస్కీ యాప్ ప్రకా ష్, పలువురు సినీ ప్రముఖులు పాల్గొని మోడలింగ్ రంగంలో ప్రతిభ చూపించిన మోడల్స్ ను ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి మేకప్ ఆర్టిస్ట్ సిహెచ్ సత్య, మోడల్ అశ్విక కిరణ్, ద్వితీయ బహుమతి మేకప్ ఆర్టిస్ట్ మాధవి మోడల్ గాయత్రి, తృతీయ బహుమతి మేకప్ ఆర్టిస్ట్ ప్రవల్లిక రెడ్డి మోడల్ రష్మి పాండేలకు చెక్కులను అందజేశారు.

ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజల నివాస ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థలు దాతలు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. శనివారం గాజులరామారం డివిజన్ పరిధి దేవేందర్ నగర్‌లో డాక్టర్ మచ్చేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ముందుకు వచ్చిన డాక్టర్ల బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. వైద్య పరీక్షలు చేసుకున్న వారికి మందులు వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, హుస్సేన్, మురళీకృష్ణ, చెట్ల వెంకటేష్, నాగభూషణం, మంజుల, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

c m y k

15

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com

కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసిన డబిల్‌పూర్ గ్రామస్థులు



నవతెలంగాణ-మేడ్చల్

మాజీ ఎమ్మెల్సీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా మండల పరిధిలోని డబిల్‌పూర్ గ్రామస్థులు శనివారం నగరంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అశోక్ ముదిరాజ్, మున్సిపల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి, ఉపసర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ముదిరాజ్ సంఘం గ్రామ మాజీ అధ్యక్షుడు తాళ్ల నర్సింహ, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు మురళీ, టిల్లు తదితరులు ఉన్నారు.

ప్రార్థనా మందిరాల్లో రాజకీయాలు తగదు



- కాంగ్రెస్ మున్సిపల్ మైనార్టీ అధ్యక్షుడు అయూబ్ ఖాన్

నవతెలంగాణ-మేడ్చల్

ప్రార్థన మందిరాలు లాంటి మసీద్‌లలో రాజకీయాలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ అన్నారు. రాజకీయాలకు దూరంగా ఉండే మసీదులు ప్రార్థన స్థలాలను మంత్రి మల్లారెడ్డి కించపరిచి ముస్లింల మనోభావాలను దెబ్బ తీశారని ఆయన ఆరోపించారు. శనివారం మేడ్చల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పాత మసీద్ దర్గా వద్ద కొంతమంది మైనార్టీ బీఆర్ఎస్ నాయకులతో కలిసి వచ్చిన మంత్రి ప్రార్థనలు చేసుకుంటున్న ముస్లింలకు ఇబ్బంది కలిగించే విధంగా రాజకీయ ప్రసంగం చేయడం సరికాదన్నారు. ముస్లింల మసీదుల వద్దకు రాజకీయ కార్యకలాపాలు చేయరాదనే నిబంధనను తుగ్గలోతొక్కి బీఆర్ఎస్‌కు కొమ్ముకాసే మైనార్టీ నేతలు ఉల్లంఘిస్తూ మంత్రిని మసీదులోకి తీసుకొచ్చి ప్రసంగించేలా చేశారని మండిపడ్డారు. నమాజ్ అనంతరం కొంతమంది ముస్లింలు ప్రార్థనలు చేస్తుండగానే మంత్రితో ప్రసంగం చేయించటం సిగ్గుచేటన్నారు. రాజకీయాలు చేసే నేతలు మసీదు గుమ్మంలోకి రాకూడదన్నారు.కార్యక్రమంలో ఎండీ ఆరీఫ్, ఎండీ ఆమెర్ అలీ, అబ్బు, ఫైసల్, టీప్పు, అబేడ్ తదితరులు పాల్గొన్నారు.

తూంకుంట మున్సిపాల్టీలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం





నవతెలంగాణ-శామీర్‌పేట

తుంకుంట మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం జోరుగా సాగుతోంది. తూంకుంట మున్సిపల్ పరిధిలోని పోతాయిపల్లి , ఎలిగల గూడ లో శనివారం తుంకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. అనంతరం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు

- మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

బీఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని, కాంగ్రెస్‌తోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలో శనివారం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు కొంపల్లి వినోద్ కుమార్, బంకుల భాస్కర్, బీజేపీ నాయకులు తెప్పెట్ల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ సమక్షంలో లింగపూర్ తండాకు చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మేడ్చల్ ఏబ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ ఎంసీ మండల కమిటీ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహు యాదవ్, ఎంపీటీసీ అఖిలేష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ రామిడి శశిధర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కిసరి నర్సింహులు, నాయకులు గుర్రం బస్వా రెడ్డి, తూము వేణుగోపాల్ రావు, బొమ్మలపల్లి శేఖర్ యాదవ్, బొమ్మలపల్లి మల్లేష్ యాదవ్ , ప్రభాకర్ రెడ్డి, పూరెల్లి శేఖర్‌రెడ్డి, కిసరి భాను చందర్, తదితరులు పాల్గొన్నారు.

అలియబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శామీర్‌పేట మండలంలోని అలియబాద్ గ్రామంలో శనివారం మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురక కుమార్, ఎంపీటీసీలు అశోక్, సగ్గు శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోలి ప్రభాకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మజీద్‌పూర్‌లో ఎన్నికల ప్రచారం

కారు గుర్తుకు ఓటు వేసి మల్లారెడ్డిని గెలిపించాలని శామీర్‌పేట జెడ్పీటీసీ అనిత మజీద్‌పూర్ గ్రామ ప్రజలను కోరారు. మండలంలోని మజీద్‌పూర్ గ్రామంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనిత లాలయ్య , గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి , గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, గ్రామ ఉపసర్పంచ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండో రోజు రెండు నామినేషన్లు దాఖలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గం శనివారం రెండు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుండి మహ్మద్ మాజీద్ , జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా సుదిరెడ్డి శివశంకర్ రెడ్డి నామినేషన్ శనివారం దాఖలు చేశారు. 10వ తేదీ వరకు స్వీకరించే నామినేషన్లను ఉదయం11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో అభ్యర్థులు దాఖలు చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గ ఎన్నికల అధికారులతో ప్రత్యేక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్ జివాడే, ఖైరతాబాద్ అసెంబ్లీ ఎన్నికల అధికారి వెంకటేష్ ధోత్రే,(ఐఏఎస్) కార్యాలయం, సహాయ పరిశీలకులు ఎం.హేమ భాను తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించడానికి అనునిత్యం పనిచేయా లన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ (09 జట్లు), స్టాటిక్ సర్వైలెన్స్ బృందం (09 బృందాలు), వీడియో నిఘా బృందం, అకౌం టింగ్ బృందం తదితర ఈ బృందాలన్నీ ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం, పరిధిలో వ్యయ పర్యవేక్షణ బృందం కిందకు వస్తాయన్నారు. ఎలాంటి అభిమానం లేకుండా ఛార్జీలు, ఉచిత ఎన్నికల కోసం విధులు ఎలా నిర్వహించాలో సలహాలు సూచనలిచ్చారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో నిజాయితీగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. అభ్యర్థి ఖర్చులను నిరంతరం పర్యవేక్షించాలని, స్టాటిక్ సర్వైలెన్స్ బృందానికి సూచించారు. సివిజిల్ అండ్ సువిధ ప్రతి స్పందనను ఈ సందర్భంగా ప్రశంసించారు. పోటీ చేసే ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థి ఖర్చు రూ.40 లక్షలు మించకూడదన్నారు. నామినేషన్ తేదీ నుండి ఫలితాలు ప్రకటించే తేదీ వరకు, ఎంసీసీకి సంబంధించిన అన్ని ఫిర్యాదులు, మద్యం బెదిరింపు తరలింపు, ఉచితాలు,పెద్ద మొత్తంలో నగదు మొదలైనవి, నిర్వహించిన అన్ని కార్యక్రమాల వీడియో గ్రాఫ్‌లకు సంబంధించిన అన్ని ఫిర్యాదులకు హాజరు కావాలని ఆదేశించారు.

ముదిరాజ్‌ల కలలు సాకారం కావాలంటే కేసీఆర్‌తోనే సాధ్యం

- తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ముదిరాజ్ ల కలలు సాకారం కావాలంటే అది సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ అన్నారు.ఈ మేరకు శనివారం హిమాయత్ నగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీను ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజ్ సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించాలని ఆకాంక్షిస్తూ సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేశామని ఆయన తెలిపారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రభుత్వం గుర్తిం పునిచ్చి పలు సంక్షేమ పథకాలను అమలు చేసి వారి ఆర్థిక బలోపేతం కోసం కృషి చేసిందన్నారు.తెలంగాణ శాసన మం డలి డిప్యూటీ చైర్మెన్ డాక్టర్ బండా ప్రకాశ్ ముదిరాజ్ నాయకత్వంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలను బలోపేతం చేసుకోవడంతో పాటు ఎన్నో సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు.ఎన్నికలు ముగిసిన తర్వాత మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని పదవులలో ముదిరాజ్ లకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినందుకు సీఎం కేసీఆర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొని, బీఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదయ్య, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లుడు జగన్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతర బోయిన కృపాకర్, సంయుక్త కార్యదర్శి పోకల రవి, రాష్ట్ర కార్యదర్శి మర్రి ప్రభాకర్, రాష్ట్ర యువత సమన్వయ కర్త బొక్క శ్రీనివాస్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఉప్పరవేణి రంజిత ముదిరాజ్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

అపూర్వంగా యువ రచయిత్రుల సమ్మేళనం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలుగు సాహిత్యరంగానికి మరొక తరాన్ని అందించాలన్న సంకల్పంతో మొట్టమొదటిసారిగా తెలంగాణ సారస్వత పరిషత్తు ఏర్పాటు చేసిన యువ రచయిత్రుల సమ్మేళనానికి విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 170 మంది యువ రచయిత్రులు, కవయిత్రులు సమ్మేళనంలో పాల్గొన్నారు. ఇప్పటికే కొన్ని రచనలు చేసిన వారు, కవిత్వమో,కథలో రాయాలన్న అభిరుచి ఉండి తగిన శిక్షణ కావలసినవారు ఈ సమ్మేళనంలో ఉత్సాహంగా పాల్గొ న్నారు. పాఠశాలలు, డిగ్రీ కళాశాలలు ,విశ్వవిద్యాలయాల విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంపై వ్యాఖ్యానిస్తూ తెలంగాణలో సాహిత్యానికి అపూర్వమైన భవిష్యత్తు ఉందని వక్తలు అన్నారు. శనివారం పరిషత్తు లోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన ప్రారంభోత్సవంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ చుట్టూ ఉన్న జీవితంలో నుంచి వచ్చిన రచనలే సజీవ మైనవని అన్నారు. కవిత్వం, కథ ఎలా రాయాలన్న అంశంపై మెర్సీ మార్గరెట్, పెద్దింటి అశోక్ కుమార్ రెండు విడతలుగా స్ఫూర్తి కలిగించే విధంగా ప్రసంగించారు. ప్రముఖ రచయితలు డాక్టర్ ముదిగంటి సుజాతా రెడ్డి, జానపద సాహిత్య పరిషత్ అధ్యక్షురాలు డాక్టర్ చింతపల్లి వసుంధరారెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె .చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ రచయిత్రుల్లో రచనా పరిణతిని పెంపొందించడానికి మును ముందు మరిన్ని అధ్యయన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ప్రముఖ రచయిత్రులు సమ్మెట ఉమాదేవి, గోగు శ్యామల, వారణాసి నాగలక్ష్మి, అయినంపూడి శ్రీలక్ష్మి, చైతన్య పింగళి, ప్రముఖ కవులు డాక్టర్ యాకూబ్, డా.కోయి కోటేశ్వరరావు, డా.కాసర్ల నరేష్ రావు ప్రసంగాలు చేశారు. ఆదివారం కూడా సమ్మేళనం కొనసాగుతుంది.

దీపావళి సీజన్‌లో వృద్ధిని సాధించిన రంగిత

- స్టెల్లారో బ్రాండ్స్ డైరెక్టర్ మనీష్ ఆహ్లావత్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

స్టెల్లారో బ్రాండ్స్‌కు చెందిన డీ2సీ ఇండియన్ ఫ్యాషన్ లేబుల్, రంగిత దీపావళి సీజన్‌లో 6.5 రెట్లు వృద్ధిని సాధించిందని స్టెల్లారో బ్రాండ్స్ డైరెక్టర్ మనీష్ ఆహ్లావత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పండుగ సీజన్‌లో అన్ని ప్రాంతాల వినియోగదారుల నుండి డిమాండ్ పెరుగుతోందని, పండుగ సీజన్‌కు ముందు, కర్వా చౌత్, దీపావళి వంటి నిర్దిష్టమైన సాంస్కృతిక వేడుకలపై ప్రత్యేక దృష్టి సారించి, విభిన్న శ్రేణి పండుగ కలెక్షన్లు, కలగలుపులను నిర్మించడానికి రంగిత తమ సెలక్షన్ ను విస్తరించిందన్నారు.ఈ విజయం ఆధునిక భారతీయ వినియోగదారు అభివృద్ధి చెందుతున్న ప్రాధా న్యతలకు అనుగుణంగాడిజైన్‌లనుఅందించడంలో బ్రాండ్ స్థిరమైన ప్రయత్నాలను అనుసరిస్తుందని, ఈ విజ యగాథలో రంగిత చురుకైన ధరల వ్యూహం కీలకమ న్నారు.బ్రాండ్ ధర పరిధి వినియోగదారుల వ్యయ విధా నాలకు అనుగుణంగా ఉంటుందని, ఈ పండుగ సీజన్‌లో తాము సాధించిన అసాధారణమైన వృద్ధి, విలువైన కస్టమర్‌లకు లోపాలు లేనట్టి డిజైన్‌లు, అసాధారణమైన నాణ్యతను అందించడంలో రంగిత అంకిత భావానికి నిదర్శనమన్నారు.

అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం నెంబర్ వన్

- బీఆర్ఎస్ నేతలు తలారి శ్రీకాంత్ ముదిరాజ్

నవతెలంగాణ-ముషీరాబాద్

అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని బిఆర్ఎస్ నాయకులు తలారి శ్రీకాంత్ ముదిరాజ్ అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాసాని జ్ఞానేశ్వర్ రావు ఆధ్వర్యంలో తలారి శ్రీకాంత్ ముదిరాజ్, మంద శ్రీనివాస్ ముదిరాజ్ లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. శ్రీకాంత్ ము దిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల కు యావత్ దేశవ్యాప్తంగా ఆకర్షితులవుతున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అభివృద్ధి పథంలో ముందు ఉంటూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ముషీ రాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపుకు కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో కేశవపురం అరుణ్, డింభ, గడ్డమీద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సామాజిక మార్పును కోరుకుంటున్న బహుజనులు

- రాష్ట్రీయ పరివర్తన్ మోర్చ జాతీయ కన్వీనర్ వామన్ మేశ్రామ్



నవతెలంగాణ-ముషీరాబాద్

బహుజనులు సామాజిక మార్పును కోరుకుంటున్నారు.దేశాన్ని ఇప్పటి వరకూ పాలించిన కాంగ్రెస్, బిజేపి పార్టీల కుట్రలను పసిగట్టాలని రాష్ట్రీయ పరివర్తన్ మోర్చ జాతీయ కన్వీనర్ వామన్ మేగ్రామ్ బహుజనులకు పిలుపునిచ్చారు. సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్, రాష్ట్రీయ పరివర్తన్ మోర్చ జేఏసీల మ్యానిఫేస్టోలను బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేం ద్రంలో శనివారం విడుదల చేశారు. ఈ ఫ్రంట్ సమావేశానికి చైర్మన్, ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అజయ్ కుమార్ యాదవ్ అధ్యక్షత వహించగా, బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్, లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు దానురాం నాయక్, తుడుం దెబ్బ నాయకులు రమణాల లక్ష్మయ్య, ఆల్ ఇండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్, గంగపుత్ర చైతన్య 1 సమితి నాయకులు మంగళపల్లి శంర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హజరైన వామన్ మేశ్రామ్ మాట్లాడుతూ దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలను స్థాపించింది బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన వారేనని అన్నారు. వీరు కోరుకునే అభివృద్ధిలో సామాజిక మార్పు ఉండదని స్పష్టం చేశారు. కానీ, సామాజిక మార్పులో అభివృద్ధి అనేది ఒక అంశం మాత్రమేనని బహుజనులు గ్రహించాలన్నారు. తెంగాణ సామాజిక పొలిటికల్ ఫ్రంట్, రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా అధికారంలోకి వస్తే జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు 100 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, జనాభా గణన చేపడతామని, విద్యా, వైద్య రంగాలను జాతీయం చేసి ఉచితంగా అందజే స్తామని, భూములను జాతీయం చేస్తామని తదితర 7 ప్రధాన అంశాలతో కూడిన ఎన్నికల మ్యానిఫేస్టోను విడుదల చేశారు.

అభివృద్ధికి ఆటంకం కలిగించే వారికి ఓటు వేయొద్దు

- ఎమ్మెల్యే అభ్యర్థి దానం, ఇన్‌ఛార్జి దామెదర్





నవతెలంగాణ-బంజారాహిల్స్

మీ ఆయుధాన్ని సరైన మార్గంలో వినియోగిస్తే మీ శక్తిగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి దానం, ఇన్‌ఛార్జి దామెదర్ అన్నారు. ఈ మేరకు శనివారం బంజారాహిల్స్ బంజారాలో వెంకటేశ్వర కాలనీ డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మోదర్ గుప్తా, పార్టీ ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్, స్థానిక కార్పొరేటర్ మన్నే కవిత రెడ్డి, పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి చెందుతున్న వ్యవస్థలలో అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే ప్రయత్నం చేసే పార్టీలకూ ఓటు వేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి పక్షం అని చెప్పు కునే కాంగ్రెస్,బిజెపి లు వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పేదవారికి నేరుగా సంక్షేమ పథకాలను అమలు చేసి ఓటు అడగాలని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముందు అమలు చేసి ఎన్నికల ప్రచారానికి వచ్చే నాయ కులను ప్రజలే ప్రశ్నించాలని వారు తెలిపారు.ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ భారతి నాయక్,డివిజన్ అధ్య క్షులు రాములు చౌహాన్,ఉద్యమ నాయకులు,మహిళలు తదితరాలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ప్రభాకర్‌కు సత్కారం



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ బిఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్, కన్నా యాదవ్‌లను ఆ పార్టీ నగర నాయకులు వి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. బాగ్‌లింగంపల్లిలో జరిగిన కార్యక్ర మంలో ఎమ్మెల్సీ ఎమ్మెస్ ప్రభాకర్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత కూడా ఉద్యమకారుల పైనే గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివాదాలకు స్వస్తి పలికి ఏకతాటిపైకి రావాలని పిలు పునిచ్చారు. వివిఎస్సార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలే మాకు శిరోధార్యం అన్ని ముషీరాబాద్ నియోజకవర్గంలో కచ్చి తంగా బిఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాలన అత్యధిక మెజార్టీతో గెలిపియకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శిషం మల్లేశం, నేత శ్రీను, కల్వ గోపి, శ్రీ భిక్షపతి యాదవ్, బుజ్జి వెంకటేశ్వర్ రావు, గౌరీ శంకర్, జుగేందర్, సిరిగిరి శ్యామ్, రాములు, రమేష్, అజయ్ ముదిరాజ్, బాలరాజ్ గౌడ్, సదా నంద్ సిరిగిరి కిరణ్ పాల్గొన్నారు.



పార్టీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు అన్నారు. శనివారం సాయంత్రం అంబర్ పేట నియోజవర్గం అభ్యర్థిగా కృష్ణ యాదవ్ ప్రకటించినందుకు ఈ సందర్భంగా నగర కార్యాల యంలో సన్మానించారు. ఈ సం దర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై అమృత కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు శ్యామ్ రాజ్, గంధమాల ఆనంద్ గౌడ్, అచ్చిని రమేష్, కేసరి నర్సింగ్ యాదవ్, సుభాష్ పటేల్, వినోద్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట